**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:311 | శుక్రవారం జూన్ 13 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## అహ్మదాబాద్ ప్రమాద ఘటన.

### విమానంలో 169 మంది భారతీయులు

అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానంలో 169 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. 2లో




### బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై

## పడిన విమానం..!

**అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం ఓ మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడింది. దీంతో పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.**



అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 జనావాసాల్లో పడింది. దీనిలోని కొన్ని భాగాలు అక్కడే ఉన్న బీజే మెడికల్ కాలేజీ యూజీ హాస్టల్ భవనాలపై పడ్డాయి. దీంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఐదుగురు విద్యార్థులు చనిపోయినట్లు ఓ ఆంగ్ల మీడియా ఛానల్ పేర్కొంది. 2లో

# మాటలకందని విషాదం

### రాష్ట్రపతి ముర్ము, మోదీ దిగ్భ్రాంతి

**గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.**

ఎయిరిండియా విమాన ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిని ప్రధాని ఆదేశించారు. 2లో






## 67 లక్షల మందికి రూ.10,091కోట్లు

### ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

అమరావతి: ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి పాలనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని చెప్పారు. "సంపద సృష్టిస్తాం.. ఆదాయాన్ని పెంచుతామని



ముందే చెప్పాం. పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం. 'తల్లికి వందనం' పథకం 67 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తున్నాం. దీనికోసం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెళ్తుంది. గతంలో 'అమ్మఒడి'కి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నాం. అయితే అప్పట్లో ఒకరికి మాత్రమే ఇస్తే.. ఇప్పుడు ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం. 2లో

## ప్రమాదంపై

## సిఎం రేవంత్ రెడ్డి విచారం



అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

### అహ్మదాబాద్‌కు హుటాహుటిన బయల్దేరిన రామ్మోహన్‌నాయుడు



2లో

### విద్యార్థిని హత్య ఘటనపై విచారణ కొనసాగుతోంది: రాయపాటి శైలజ

ఉమ్మడి అనంతపురం జిల్లాలో బాలికపై అత్యాచారం, ఇంటర్ విద్యార్థిని హత్య ఘటనలు బాధాకరం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు.



2లో

# సంపాదకీయం

## తొలిపొద్దులో విజయకాంతులు

కూటమి ప్రభుత్వం కొలువుతీరి సరిగ్గా 12 నెలలు అయింది. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసంతో గాడి తప్పిన వ్యవస్థలను చక్కదిద్దుతూనే ప్రజలకు మెరుగైన పాలనను అందిస్తోంది. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తోంది. నవ్యాంధ్రప్రదేశ్‌ను ప్రగతిపథంలో నడిపించేందుకు అనేక సమస్యలను, సవాళ్లను అధిగమించి పురోగమనంలో పయనిస్తోంది. ఏడాది పాలనలోనే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 70శాతం నెరవేర్చింది. యావత్ దేశం నివ్వెరపోయే ఫలితాలు సాధిస్తూ చంద్రబాబు పాలనలో రాష్ట్రం ప్రగతిపథంలో పరుగులు పెడుతోంది. దేశానికి దిక్సూచిగా నిలిచే నదుల అనుసంధానం, పి%-%4, వాట్సప్ గవర్నెన్స్, ఆర్టీజీఎస్, 104, 108 అంబులెన్సుల ఆధునీకరణ, సురక్షిత తాగునీరు, యోగాంధ్ర వంటి ఎన్నో కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తోంది. రాష్ట్రంలో రూ.4,000 పింఛన్ అమలు దేశవ్యాప్తంగా రికార్డుగా నిలిచింది. ఇందులో చంద్రబాబు నాయుడు ఒక్కరే రూ.2,834 పెంచారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.1,000 మాత్రమే పెంచింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి నెలలోనే పింఛన్‌ను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచింది. మహిళలు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న ఉద్దేశంతోనే 'దీపం%-%2' పథకాన్ని ప్రారంభించి ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తోంది. రాబోయే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తోంది. మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి రుణ పరిమితిని రూ.10 లక్షలు నుంచి రూ.20 లక్షలకు పెంచింది. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచింది. పేద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు 'విదేశీ విద్య' పథకాన్ని పునరుద్ధరించడం, ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయడం వంటి కీలక చర్యలు ప్రభుత్వం చేపట్టింది. 'యాక్టివ్ ఆంధ్ర', 'నో బ్యాగ్ డే', 'తల్లికి వందనం', 'యోగాంధ్ర', 'మెగా పేటీయం' వంటి వినూత్న కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేస్తోంది. ఉచిత ఇసుక విధానం ద్వారా 125 కుల వృత్తులు, వ్యాపారాలకు ప్రోత్సాహం లభించగా, 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు స్థిరమైన ఉపాధి లభిస్తోంది.

వైసీపీ ప్రభుత్వంలో వైద్య ఆరోగ్యరంగం అంపశయ్య మీద ఉంది. 108, 104 అంబులెన్సులను నేడు కొత్త సర్వీసు ప్రొవైడర్‌కు అప్పగించి పేదలకు మెరుగైన వైద్యాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తోంది. వైసీపీ ప్రభుత్వం రైతులకు కన్నీరు తప్ప, పంట పొలాలకు ఏనాడూ సాగునీరు అందించలేదు. కానీ కూటమి ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు అందుబాటులో ఉన్న జలవనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ సముద్రంలోకి వృథాగా పోయే జలాలను కూడా ఒడిసి పట్టేందుకు నదుల అనుసంధానాన్ని చేపట్టి, దేశానికే ఆదర్శంగా నిలిచింది. పంట దిగుబడి పెంచడంతో పాటు రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. విద్యుత్ కోతలు, పవర్ హాలిడేలు, మూతపడ్డ పరిశ్రమలు, ఎండిపోయిన పంటలు గత ప్రభుత్వ హయాంలో కనిపించేవి. ఇప్పుడు సోలార్, విండ్ ఎనర్జీని ప్రోత్సహిస్తూ నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తూ రైతన్నలకు ప్రభుత్వం అండగా నిలిచింది. 15వ ఆర్థిక సంఘం నిధులు దారి మళ్ళించకుండా రూ.1,987 కోట్లు పంచాయతీలకు విడుదల చేసింది. గత అయిదేళ్లు రోడ్లపై గోతుల్లో తట్ట మట్టిపోసిన పాపాన పోలేదు.

ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.860 కోట్లతో 20 వేల కి.మీ. రోడ్లను గుంతలరహిత రహదారులుగా మార్చడానికి చర్యలు తీసుకుంది. రాష్ట్రాభివృద్ధికి గుండెకాయ లాంటి పారిశ్రామిక రంగం పట్ల గత పాలకులు నిర్లక్ష్యం ప్రదర్శించారు. నేడు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని పారిశ్రామికవేత్తలకు వివరించి ఏడాది కాలంలో రూ.9.40 లక్షల కోట్ల పెట్టుబడులు, 8.5 లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించే పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువస్తోంది. యువగళం హామీల్లో ఒకటైన 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం శ్రమిస్తోంది. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం పెట్టుబడుల వికేంద్రీకరణకు కృషి చేస్తూ ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేసేలా ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రముఖ పరిశ్రమ, ఒక ఎంఎస్‌ఎంఈకి శ్రీకారం చుట్టింది. 26 జిల్లాల అభివృద్ధికి, యువతకు ఉద్యోగాల కల్పనకు దోహదపడేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రజారాజధాని అమరావతిని ప్రభుత్వం శరవేగంతో నిర్మిస్తోంది. రెవెన్యూ శాఖలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టి, వైసీపీ హయాంలో తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి, డిజిటల్ భూ రికార్డుల పునర్వ్యవస్థీకరణ ద్వారా పారదర్శకత పెంచింది. రెవెన్యూ సదస్సులు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సుస్థిరమైన శాంతిభద్రతల ద్వారా రాష్ట్రంలో పరిశ్రమలు, వాణిజ్యం, పర్యాటక రంగం వికసించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. గంజాయి, డ్రగ్స్ వంటి నేరాలను నియంత్రించేందుకు యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ ఈగల్‌ను ఏర్పాటు చేసింది. మహిళల జోలికి వస్తే తాటతీసేలా ప్రత్యేక చట్టాలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసింది. దూరదృష్టితో నవ్యాంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయపథం వైపు నడిపిస్తున్నారు. ఎలాంటి భేదభావం లేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడం చంద్రబాబు సుపరిపాలనకు సజీవ సాక్ష్యం.

## ఆదిలాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం..
## పిడుగుపాటుకు ఆరుగురి మృతి

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టనబెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్తనాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం నింపింది. ఏజెన్సీలోని గాదిగూడ మండలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్కజొన్న విత్తులు వేసే క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అందరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడింది. ఈ ఘటనలో పెందూర్ మాదర్రావు(45), సంజన(22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన 10 మందిని తొలుత ఝరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆ తరువాత రిమ్స్ ఆసుపత్రికి తరిలించారు.

జిల్లాలోని బేల మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో పడిన పిడుగుపాట్లకు ఇద్దరు మహిళలు మృతిచెందారు. సాంగిడిలో పొలం పనులు చేస్తున్న నందిని (30), సోన్కాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీత(35)పై పిడుగు పడడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం నేల తల్లికి నమస్కరించి పొలం పనులకు వెళ్లినవాళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు రహదారిపై వెళ్తున్న దాదాపు 15 మంది బాటసారులు.. వర్షం రావడంతో పొలంలోని పశువుల పాకలోకి వెళ్లారు.

# అహ్మదాబాద్ దుర్ఘటన ..

## ఏపీలో కూటమి ప్రభుత్వం వేడుక వాయిదా



అమరావతి: అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఈరోజు సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి గురువారం నాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ఉత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. గుంటూరు జిల్లా అమరావతిలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ఏం సాధించింది, రాబోయే నాలుగేళ్లలో ఎలాంటి లక్ష్యాలు సాధించాలనుకుంటోంది, ఏ విజన్‌తో అడుగులు ముందుకు వేయనుందన్న అంశాలు ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమం రూపొందించారు. సుపరిపాలన, సమ్మిళిత వృద్ధికి పునరంకితం అయ్యేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.

రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, స్వర్ణాంధ్ర విజన్ కార్యాచరణ ప్రణాళిక జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి సభ్యులు, సచివాలయంలోని కీలక అధికారులను ఆహ్వానించారు. ఇవాళ మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమన ప్రమాదం జరగడంతో ఈ కార్యక్రమం వాయిదా పడింది.

## అహ్మదాబాద్‌కు హుటాహుటిన బయల్దేరిన రామ్మోహన్‌నాయుడు

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిన నేపథ్యంలో పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అక్కడికి బయల్దేరారు. అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని హుటాహుటిన విజయవాడ నుంచి ఆయన బయల్దేరి వెళ్లారు. ఈ ఘటనపై డీజీసీఏ, ఎయిరిండియా, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కేంద్రమంత్రి సంప్రదింపులు జరుపుతున్నారు. అహ్మదాబాద్ దుర్ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని రామ్మోహన్‌నాయుడు అన్నారు. ప్రమాదంపై వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. సహాయక బృందాలు ఇప్పటికే ఘటనాస్థలిలో ఉన్నట్లు తెలిపారు.

## విద్యార్థిని హత్య ఘటనపై విచారణ కొనసాగుతోంది: రాయపాటి శైలజ

మొదటిపేజీ తరువాయి

అనంతపురం: ఉమ్మడి అనంతపురం జిల్లాలో బాలికపై అత్యాచారం, ఇంటర్ విద్యార్థిని హత్య ఘటనలు బాధాకరమని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. అనంతపురంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చినందుకే ఇంటర్ విద్యార్థినిని నిందితుడు హత్య చేశాడని ఆమె చెప్పారు. ఈ ఘటనపై విచారణ జరుగుతోందని.. నిర్లక్ష్యంగా ఉన్న సీఐని ప్రభుత్వం సస్పెండ్ చేసిందని తెలిపారు. సమాజంలో అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని.. ఏదైనా తల్లిదండ్రులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

శ్రీసత్యసాయి జిల్లాలో బాలికపై అత్యాచారం ఘటన దారుణమని తెలిపారు. ఈ కేసులో 16 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారన్నారు. మరో ఇద్దరిని అరెస్టు చేయాల్సి ఉందని చెప్పారు. "ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలి. ఏదైనా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. 181కి కాల్ చేయండి.. ప్రభుత్వం అన్ని విధాలుగా రక్షణ కల్పిస్తుంది. సాక్షి ఛానల్ డిబేట్‌లో అమరావతి మహిళలను కించపరిచే వ్యాఖ్యలను జర్నలిస్టులే ఖండించారు" అని రాయపాటి శైలజ అన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం..
## మాటలకందని విషాదం

మొదటిపేజీ తరువాయి

ప్రయాణీకులతోపాటు సిబ్బంది, విమానం కూలిన చోట మరికొందరు ప్రాణాలు కోల్పోవడం మనసుని కలచివేస్తోందని పేర్కొన్నారు. ఈ జాతీయ విపత్తులో ప్రతి ఒక్కరూ కేంద్రానికి బాసటగా నిలుద్దామంటూ పిలుపునిచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## కోటి ఆశలతో భర్తను కలిసేందుకు లండన్‌కు..
## నిమిషాల్లో నవవధువు కలలు ఆవిరి

### అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఓ నవవధువు చిక్కుకుపోయింది. .

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఎంతో మంది కలల్ని చిదిమేసింది. నిండు నూరేళ్ల భర్తతో జీవితం పంచుకోవాలని ఆశ పడిన ఓ నవ వధువు ఈ ప్రమాదంలో చనిపోయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. లండన్‌లో ఉన్న తన భర్తను తొలిసారి కలిసేందుకు వెళ్లిన ఆమె జాడ తెలియక తన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

రాజస్థాన్‌కు చెందిన ఖుష్బూకు ఇటీవల వివాహమైంది. ఆమె భర్త లండన్‌లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. అతడు అక్కడికి వెళ్లాక తొలిసారి భర్తను కలిసేందుకు ఈ నవ వధువు బయలుదేరింది. ఈ క్రమంలోనే విమాన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆమె మరణించి ఉండే అవకాశం ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఆమె జాడ తెలియక కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

సరదాగా అన్న మాట నిజమైంది..

బ్రిటన్ జాతీయులు ఇద్దరు ఇటీవల గుజరాత్ పర్యటనకు వచ్చారు. ఇక్కడ ఎన్నో జ్ఞాపకాలను వెంట తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. మరి కాసేపట్లో లండన్‌కు విమానం బయలుదేరే సమయంలో ఇన్‌స్టాగ్రామ్‌లో ఎమోషన్ పోస్టు పెట్టారు. "భారత్ పర్యటన ఎంతో బాగుంది. ఇక్కడ ఉన్నంత కాలం ఎన్నో సరదా క్షణాలు గడిపాం. మరికొన్ని గంటల్లో ఈ దేశాన్ని విడిచి వెళ్లడం బాధగా ఉంది. ఇక్కడ ఇదే మనకు చివరి రాత్రి. గుడ్‌బై ఇండియా" అంటూ పోస్టు పెట్టారు. ప్రమాదం తర్వాత వీరి పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'మన దేశంపై ఎంతో ఇష్టం పెంచుకున్నారు. ఈ ప్రమాదం జరగడం ఎంతో బాధేస్తోంది' అంటూ నెటిజన్లు కామెంట్లు చేశారు.

# అహ్మదాబాద్ ప్రమాద ఘటన.

## విమానంలో 169 మంది భారతీయులు

మొదటిపేజీ తరువాయి

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన కొన్ని సెకన్లలోనే ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. మొత్తం 242 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఓ భవనంపై కూలిపోయింది. మొత్తం ప్రయాణికుల్లో 169 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, 53 మంది బ్రిటన్ పౌరులు, ఏడుగురు పోర్చుగల్, ఒకరు కెనడాకు చెందిన వారున్నారు. మరోవైపు విమానం కుప్పకూలిన బీజే మెడికల్ కళాశాల హాస్టల్‌లో ఉన్న విద్యార్థుల్లో కొందరు మృతి చెందినట్లు తెలుస్తోంది.

మరోవైపు ప్రమాదంపై దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. ప్రయాణికుల సమాచారం కోసం 1800 5691 444 నంబరు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించింది. సంఘటన సమాచారం అందుకున్న వెంటనే పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హుటాహుటిన సంఘటన స్థలికి బయల్దేరారు. అత్యవసర బృందాలు ఇప్పటికే అక్కడికి చేరుకున్నట్లు తెలిపారు. పూర్తి అప్రమత్తంగా ఉన్నామని, క్షేత్రస్థాయి పరిస్థితులను వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నట్లు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఎయిరిండియా-171 విమాన ఘటనపై ఎయిరిండియా ఛైర్మన్ చంద్రశేఖరన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుంటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎప్పటికప్పుడు బాధిత కుటుంబాలకు సమాచారం అందించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడిన విమానం..!

మొదటిపేజీ తరువాయి



కనీసం పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. మృతి చెందిన వారిలో నలుగురు అండర్ ఎంబీబీఎస్, ఒక పీజీ విద్యార్థి ఉన్నారు.

అహ్మదాబాద్‌లో కూలిన ఎయిరిండియా విమానం

ప్రమాదం జరిగిన నిమిషాల్లో సహాయక సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో పలువురిని సురక్షితంగా బయటకు తీశారు. విద్యార్థుల భోజనాలు చేస్తున్నప్పుడు ఈ ఘటన చోటు చేసుకోవడంతో మెస్‌లో ప్లేట్లు, ఆహారం చిందరవందరగా పడిన దృశ్యాలు వైరల్‌గా మరాయి. ప్రస్తుతం మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. వడోదర నుంచి మరో రెండు బృందాలను ఇక్కడికి తరలిస్తున్నారు. ప్రమాదస్థలి నుంచి అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రి వరకు గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేశారు.

## మాటలకందని విషాదం

మొదటిపేజీ తరువాయి

అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అవసరమైన సహాయక చర్యలు అందించాలని కేంద్ర మంత్రులను ప్రధాని ఆదేశించారు.

"అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందాను. ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుంది" – రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

"అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఈ విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా" – ప్రధాని నరేంద్ర మోదీ

"విమాన ప్రమాదం వార్త వినగానే హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాల ఆవేదన వర్ణణాతీతం. ఈ క్లిష్ట సమయంలో ప్రతి క్షణం, ప్రతి క్షణం విలువైనదే. సహాయకచర్యలు వేగంగా జరగాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సాయం చేయడానికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి" – కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

ప్రమాదంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు.

అహ్మదాబాద్‌లో కూలిన ఎయిరిండియా విమానం

హృదయవిదారకం: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్

లండన్ గాట్విక్‌కు బయల్దేరిన విమానం ప్రమాదానికి గురైన ఘటనపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయని విచారం చెందారు. పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు.

రంగంలోకి 'ఏఏఐబీ'

విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు.

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## 67 లక్షల మందికి రూ.10,091కోట్లు

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం 42,61,965 మందికి ఇస్తే.. మేం 67,27,164 మందికి వర్తింపజేశాం. అప్పటితో పోలిస్తే అదనంగా 24,65,199 మందికి ఇస్తున్నాం. అప్పుడు రూ.5,540 కోట్లు కేటాయిస్తే.. ఇప్పుడు రూ.8,745 కోట్లు ఖర్చు చేస్తున్నాం. రూ.3,205 కోట్లు అదనంగా ఇస్తున్నాం. తల్లి లేకపోతే తండ్రి లేదా సంరక్షకుడి ఖాతాలో జమచేస్తాం. అనాథలకు జిల్లా కలెక్టర్ నిర్ధరించిన ప్రకారం వారి ఖాతాల్లో వేస్తాం. తల్లికి వందనం జాబితాలను గ్రామ,వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచుతాం. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిదిద్ది సహాయం అందిస్తాం. దానికోసం జూన్ 26 వరకు ఫిర్యాదులు స్వీకరించి 30న తుది జాబితాను ప్రకటిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

# శ్రీసరస్వతి శిశు మందిరాలు సంస్కృతి ,సంప్రదాయాలకు నిలయాలు

- టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య



**జనసముద్రం న్యూస్ జూన్ 13 జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ నూతనభవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి లింగం సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలోనే శ్రీ సరస్వతీ శిశు మందిరాలు మన సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలని అలాంటి సంస్థలను మనం కాపాడుకున్నప్పుడే మన మనుగడ ఉంటుందని పూర్వ విద్యార్థుల ఆధారంగా మరియు ,పోషకుల ఆధారంగా విద్యతో పాటు అభివృద్ధి కూడా సాధిస్తున్నామని అందులో భాగంగానే గురువారం రోజు జమ్మికుంట పట్టణంలో నూతనంగా ప్రారంభించామని వారు అన్నారు. రానున్న రోజుల్లో కార్పొరేట్ విద్యకు అనుగుణంగా శ్రీ సరస్వతీ శిశు మందిరాలను తీర్చిదిద్దామని ఏ అవసరం ఉన్న నాకు తెలియచేయాలని ఎమ్మెల్సీ కొమురయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి మంతెన హేమలత, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, పూర్వ విద్యార్థి సునీత శ్రీ సరస్వతీ విద్యాపీఠ సంఘటన కార్యదర్శి మాన్యశ్రీ పతకమూరి శ్రీనివాసరావు, తేళ్ళ రాజమౌళి, కాటం రవీందర్ ,డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆవాల రాజారెడ్డి, గంగాడి కృష్ణారెడ్డి, కర్ర సంజీవరెడ్డి,ఆకుల రాజేందర్, దాసరి రవీందర్, బుర్ర శివయ్య, చదువు కిరణ్ కుమార్ రెడ్డి, పాకాల రవీందర్ రెడ్డి, ముక్క జితేందర్ గుప్తా, చిదురాల భాస్కర్, ఆకుల రాజయ్య, నల్ల దేవేందర్ రెడ్డి, శీల జయప్రకాష్, బాదం రమేష్, సుధాకర్ రావు గుంటి శ్రీనివాస్ , సదానందం ,రాజు, సంపత్ రావు మరియు పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ గుడికందుల సుదర్శన్ ఆచార్యులు విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు లబ్ది

- ప్రణవ్..
- పట్టణాల్లో,గ్రామాల్లో పండగలా ముగ్గు పోసే కార్యక్రమం..
- పలు ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను అందజేసిన ప్రణవ్.



**జనసముద్రం న్యూస్ జూన్ 13 హుజూరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని,పదేళ్ల నిరీక్షణ తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసే కార్యక్రమానికి హాజరవుతుండడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ మండలం సింగాపూర్,జూపాక గ్రామాల్లో 20 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు మిఠాయిలు పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి,మంత్రులకు,నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్లలో ఇళ్లు,రేషన్ కార్డు ఇవ్వాలని ప్రజల నుండి డిమాండ్ వచ్చిన వాటిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులను గుర్తించి రాజకీయలకు అతీతంగా ఇల్లు ఇస్తున్నామని అన్నారు.మొదటి విడతలో ఇళ్లు రాని వారు రానున్న 3 నెలల్లో మరో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం కొనసాగుతుందని ఎవరు ఆధర్యపడొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**జమ్మికుంట మున్సిపల్ పరిధిలో...**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల 14 వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు ప్రణవ్..ప్రజలు ప్రభుత్వం సూచించిన నియమాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోచంపల్లి టూరిజం టెక్స్టైల్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**జన సముద్రం న్యూస్ యాదాద్రి ప్రతి నిధి**

పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కళ మాత్రమే కాదని, గుర్తింపుకు చిహ్నం అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి గ్రామం లో ఇక్కత్ చేనేత కార్మికులతో మాట్లాడటమే కాకుండా, పోచంపల్లి టూరిజం టెక్స్టైల్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. అంతేకాక చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను తెలుసుకున్నారు .అనంతరం రాష్ట్ర గవర్నర్ టెక్స్ టైల్ పార్కు సమావేశ మందిరంలో నేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ చేనేత అనేది ఒక కళ అని ,ప్రత్యేకించి పోచంపల్లి ఇక్కత్ చీరలు, ఉత్పత్తులు ప్రపంచ ప్రసిద్ధిగాంచాయని ,ఇటీవల ప్రపంచ సుందరీ మణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరిగాయని తెలియడం సంతోషమని అన్నారు. పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను ఎలా తయారు చేస్తారో తాను స్వయంగా చూసి తెలుసుకున్నానని, గతంలో పోచంపల్లి చీరల పై పుస్తకాల్లో మాత్రమే చదివానని, ఇది తనకు మంచి అనుభవం అని అన్నారు. పోచంపల్లి గ్రామంలో చేనేతలో చాలామంది నిష్ణాతులు ఉన్నారని, ఆఫ్ సిల్క్, కాటన్ వంటి అన్ని రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారని ,భవిష్యత్తులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులకు మంచి అవకాశాలున్నాయని తెలిపారు. అయితే పోచంపల్లి ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యం తో పాటు ,మార్కెటింగ్ తీసుకువచ్చేందుకు అహ్మదాబాద్ లోని ఎన్ ఐ టి, ఐ ఐ టి సహకారంతో స్థానిక నేత కార్మికులు కలిసి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి మార్కెటింగ్ ,డిజైనింగ్ ,డయింగ్ అన్ని విషయాల్లో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు .పోచంపల్లి చేనేత కార్మికుల తో మాట్లాడిన అనంతరం ఇక్కత్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంతేకాక నకిలీ ఇక్కత్ సమస్యను కూడా నేత కార్మికులు చెబుతున్నారని, ఈ రెండింటిని గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రస్తుతం పోచంపల్లి నేత కార్మికులు నేతతోపాటు, ఉత్పత్తి ,కలర్ ,మార్కెటింగ్, డిజైనింగ్ అన్ని వారే చూడడం వల్ల ఇక్కత్ ఉత్పత్తులను విస్తృతి చేసేందుకు అవకాశం లేదని తెలిపారు. మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించినట్లయితే చేనేత కార్మికులను కాపాడిన వారమవుతామని,ఇక్కత్ చేనేత వారసత్వంగా వస్తున్న ఒక కళ అని అన్నారు.హ్యాండ్లూమ్స్ కూడా హ్యాండీక్రాఫ్ట్ కోవలోకే వస్తాయని, అలాంటి పోచంపల్లి చేనేత ఉత్పత్తులలో భాగంగా దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డు పొందిన వారు కూడా పోచంపల్లి గ్రామంలో ఉండటం అభినందనీయమని అన్నారు. నేత కార్మికులకు ఉన్న సమస్యలు చాలా చిన్నవని, వాటిని సులభంగా పరిష్కరించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికుల కు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు బాగున్నాయని చెప్పారు. పోచంపల్లి ఇక్కత్ చీరలు తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా, దేశంలోని ప్రతి మూలకు తీసుకువెళ్లవచ్చని, కార్మికులు ఇలాగే పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు .రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ స్థాయి లాంటి వ్యక్తులు పోచంపల్లి ఉత్పత్తులను పరిశీలించేందుకు రావడం రెండవసారి అని




అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తూ ఆదుకుంటున్నదని, ముఖ్యంగా త్రిఫ్ట్ స్కీమ్, ఇన్సూరెన్స్ స్కీమ్, రుణమాఫీ, నేతన్న భరోసా, వంటి పథకాల ద్వారా సహకారం అందిస్తున్నామని తెలిపారు .అలాగే నేత కార్మికుల కోసం ప్రత్యేకించి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును ప్రతి సంవత్సరం ఇస్తున్నామని, ఇందులో భాగంగా 25 వేల రూపాయల నగదు, శాలువాతో సన్మానిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేతలు వివిధ రా ప్రాంతాలలో అభివృద్ధి చెంది ఉన్నాయని, పీతాంబరి చీరలు, ఆర్మూర్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు ప్రసిద్ధి అని తెలిపారు.టెస్కో ద్వారా చేనేత మెటీరియల్ సేకరిస్తున్నామని, ఈ సంవత్సరం పోచంపల్లి రా మెటీరియల్ ను 6 కోట్ల రూపాయలతో సేకరిస్తున్నట్లు తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి గ్రామానికి ప్రపంచ సుందరి మణులు రావడం వల్ల పోచంపల్లి ఉత్పత్తుల అమ్మకాల మార్కెటింగ్ 30 శాతం పెరిగిందని, అంతే కాక ప్రపంచ వ్యాప్తంగా పోచంపల్లికి ప్రచారం వచ్చిందని ,రాష్ట్ర గవర్నర్ రాకతో పోచంపల్లి మరోసారి ప్రాచుర్యం పొందిందని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కు యాదాద్రి భువనగిరి జిల్లా కు త్రిఫ్ట్ పథకం కింద 90 కోట్ల రూపాయలు ఇచ్చిందని, అలాగే రుణ మాఫీ కింద ఆర్థిక సహాయం ఇవ్వనుందని, నేతన్న భరోసా ,నేతన్న బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు .యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ గవర్నర్ లాంటి వ్యక్తులు నేతన్నలను ప్రోత్సహించడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఐఐటి, ఎన్ఐటి ద్వారా మరింత మెరుగైన విధంగా పోచంపల్లి ఉత్పత్తులను పెంపొందించుకునేందుకు అవకాశాలున్నాయని, పోచంపల్లి లో దశాబ్దాల తరబడి చేనేత కార్మికులు ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా కార్మికులు చేనేత చీరల తయారీలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని ,దీని ద్వారా ప్రతి నెల 15 నుండి 20 వేల వరకు వారు సంపాదిస్తున్నారని, అయితే మారుతున్న పరిస్థితుల దృష్ట్యా చేనేత కార్మికులు అదనపు ఆదాయాని కై ప్రభుత్వానికి నివేదిస్తున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలోనే మార్కెటింగ్, డిజైనింగ్ వంటివి ఎలా అభివృద్ధి చేయాలో రాష్ట్ర గవర్నర్ సూచనల ను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య మాట్లాడుతూ పోచంపల్లి చేనేత ఉత్పత్తులు బాగున్నాయని, అయితే మార్కెటింగ్ సరిగాలేదని, ఈ సమస్యను పరిష్కరిస్తే నేత కార్మికులు బాగుపడతారని, వ్యవసాయ రంగానికి సహకరించినట్లు గానే చేనేత రంగానికి కూడా ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. మరో పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్ మాట్లాడుతూ పోచంపల్లి గ్రామం ఇక్కత్ కు మాత్రమే ప్రసిద్ధి కాదని, ఇది నాలుగు రకాల సబ్జెక్టులతో ముడిపడి ఉందని నేత, డయింగ్, కలర్ అన్నిరకాల పరిజ్ఞానం ఉన్న కార్మికులు ఇందులో ఉన్నారని, అయితే వీరి కోసం అదనంగా ఏం చేయగలమో ఆలోచించాల్సిన అవసరం ఉందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని ,ఇక్కత్ పరిజ్ఞానాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. అంకం పాండు మాట్లాడుతూ ప్రభుత్వం నేత కార్మికుల కోసం అమలు చేస్తున్నవివిధ పథకాల వల్ల నేత కార్మికులకు ఆత్మస్థైర్యం తో పాటు, జీవన ప్రమాణాలు పెరిగాయని ,త్రిఫ్ట్ పథకం వల్ల తనాకు రెండు లక్షల 15 వేల రూపాయలు వచ్చాయని ,పిల్లల చదువుకు వినియోగించానని,అయితే నేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు . భారత గగన అనే నేత కార్మికు రాలు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి తాను మగ్గం నేస్తున్నానని, చిన్నప్పుడే తన భర్త చనిపోతే నలుగురు పిల్లల్ని చేనేత పైన ఆధారపడి బ్రతికించు కుంటున్నానని, ప్రభుత్వం త్రిఫ్ట్ పథకాన్ని పెట్టడం బాగుందని అయితే చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గుర్రం హేమలత మాట్లాడుతూ తాను ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకంలో చేరి 36 నెలలు రెండు వేల రూపాయల చొప్పున చెల్లించామని, రెండు లక్షలు వచ్చాయని, దీని ద్వారా ఇళ్లు నిర్మించుకున్నని, తమకు చాలా సంతోషంగా ఉందని, మళ్ళీ తిరిగి పొదుపు చేస్తామని తెలిపారు. మరో నేత కార్మికురాలు శశికళ మాట్లాడుతూ చేనేత బీమా పథకం వల్ల చేనేత కార్మికులకు న్యాయం చేకూరుతుందని ,తన భర్తకు పక్షవాతం వస్తే తినడానికి కూడా తిండి లేకుండేదని,ఇప్పుడు చేనేత వల్ల భరోసా వచ్చిందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని కోరారు. తడక రమేష్ మాట్లాడుతూ చేనేత కు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయడం సంతోషమని మార్కెటింగ్ రంగంలో 600 మంది పోచంపల్లి లో ఉన్నారని, వారికి కూడా జియో ట్యాగింగ్ ఇవ్వాలని, వారికి గుర్తింపు ఇవ్వాలని, నకిలీ ఇక్కత్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నకిలీ ని అరికట్టాలని, పోచంపల్లి లో యార్న్ డిపో ఏర్పాటు చేయాలని, కల్యాణలక్ష్మి పథకం కింద ప్రభుత్వం లక్ష పదివేల రూపాయలు ఇస్తున్నదని, దానితోపాటు ,ఒక పోచంపల్లి చీర ,దోతిని ఇస్తే బాగుంటుందని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఉపేందర్, భాగ్యలక్ష్మి, యాదగిరి అనే నేత కార్మికులకు నేతన్న రుణాల కింద 5 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. నేతన్న పొదుపు పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లా మొత్తానికి రెండు కోట్ల పదిహేను లక్షల 25 వేల రూపాయల చెక్కును నేత కార్మికులకు అందజేశారు. అంతకుముందు పార్కులో ఏర్పాటు చేసిన పోచంపల్లి ఇక్కత్ పట్టు వస్త్రాలను రాష్ట్ర గవర్నర్ పరిశీలించడమే కాకుండా , నేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను, జీవన విధానాలను ,ఇక్కత్ ఉత్పత్తుల తయారీలో వారుఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి ఆకాంక్ష యాదవ్ వందన సమర్పణ చేయగా, రాష్ట్ర గవర్నర్ ఓ ఎస్ డి భవాని శంకర్ ,ల్మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు ,ఇతర అధికారులు పాల్గొన్నారు .

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులుగా గోనెల సమ్మన్నముదిరాజ్.



**జనసముద్రం న్యూస్ జూన్ 13 వీణవంక**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల సమ్మన్న ముదిరాజును తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ సత్యనారాయణ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు. ఈ సందర్భంగా గోనెల సమ్మన్న మాట్లాడుతు నాపై నమ్మకంతో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ సాంస్కృతిక సేన అధ్యక్షులుగా నియమించిన డాక్టర్ మానకొండూరు ఎమ్మెల్యే ,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘుకి ధన్యవాదాలు తెలియజేసినారు.







# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత కోరుట్ల మున్సిపల్ కమిషనర్.

**జనసముద్రం న్యూస్. జిల్లా స్టాప్ రిపోర్టర్**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలందరు పూర్తి సహాయ సహకారాలు అందించాలని, అప్పుడే పరిశుభ్రంగా చెత్త రహిత నగరంగా ఉంటుందని కమిషనర్ మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. వంద యాక్షన్ ప్లాన్ లో భాగంగా తడి, పొడి చెత్త పై పలు వార్డ్ లో ప్రత్యేక డ్రైవ్ చేసి, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు చెత్తను తొలగించి, డ్రైనేజీ లను శుభ్రపరిచారు. సందర్భంగా కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించటం తో పాటు ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలను తొలగించి, నీటి మట్టాల్లో క్లోరినేషన్ పరీక్షలు చేయించినట్లు చెప్పారు. అంతే కాకుండా 3వ వార్డ్ డ్రైనేజీ లను శుభ్రం చేయించమన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, తడి, పొడి చేతను వేరు చేసి, చెత్త సేకరణకు వచ్చే వాహనాల్లో మాత్రమే వెయ్యాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ భూముల జోలికోస్తే కఠిన చర్యలు

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ
- బోడుప్పల్ లో కబ్జాకు గురైన దేవాదాయ భూముల పరిశీలన




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.13) జనసముద్రం న్యూస్ మేడిపల్లి మండలం బోడుప్పల్:-**

రాష్ట్రంలో దేవాదాయ శాఖకు సంబంధించిన మచు భూమిని కబ్జా కాకుండా చూస్తామని దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు.గురువారం రోజున మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో దేవాదాయశాఖ భూమి అన్యక్రాంతం అవుతున్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మేడ్చల్ జిల్లా రెవెన్యూ,దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8 లో 10.35 ఎకరాలు,33/9 లో 13 ఎకరాలు,33/10 లో 6.23 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్ ఇతరులు రామయ్య చౌదరి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారు.అనంతరం సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారని తెలిపారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిందేవరైన సరే వదిలే ప్రసక్తే లేదని కబ్జా అయిన భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పేడుతామని హెచ్చరించారు.మంత్రి వెంట పర్యటించిన వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,కీసర అర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి తహసీల్దారు హసీనా,దేవాదాయ శాఖ సర్వేయర్లు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకములు యూనిఫామ్ ల పంపిణీ

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.13) జనసముద్రం న్యూస్ కుషాయిగూడ:-**

విద్య సంవత్సరం 2025 ౨- 2026 ప్రారంభం మరియు బడి బాట ను గురువారం పునస్కరించు కొని జిల్లా పరిషత్ హై స్కూల్ కుషాయిగూడ విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్య పుస్తకములను మరియు యూనిఫార్మ్ లను పంపిణీ చేసినారు.ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,ఎం.ఈ.ఓ బాపురెడ్డి చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఎంతోమంది ఆదర్శవంతులను తీర్చిదిద్దాయి.ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహోన్నత వ్యక్తులను ఈ ప్రభుత్వ పాఠశాలలు మన దేశానికి అందించాయి అని మీరు పట్టుదల తో చదివి అత్యున్నత స్థానాన్ని చేరు కోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాపు రెడ్డి, మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కనకయ్య, పాఠశాల సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉప్పల్ భగాయత్ లో పారిశుద్ధ్యానికి పెద్ద పీట

- 22 మంది పారిశుద్ధ్య కార్మికులతో యూనిట్ ఏర్పాటు
- కార్మికులతో పనులను ప్రారంభించిన కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.13) జనసముద్రం న్యూస్**

ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రత్యేకంగా ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లో 22 మంది పారిశుద్ధ్య కార్మికులతో యూనిట్ ను ఏర్పాటు చేసినట్టుగా చెప్పారు.ఉప్పల్ భగాయత్ లో హెచ్ఎండీఏ లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణాలు జరిగి ఐదు ఏళ్లు అవుతోంది.అయినప్పటికీ వీధుల్లో పారిశుద్ధ్య పనులు జరుగడం లేదు.చెత్త చెదారంతో నిండి పోయి ఉన్నాయి.ఇదే విషయాన్ని కాలనీవాసులు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు.దీంతో రజిత పరమేశ్వర్ రెడ్డి జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని కోరారు.అధికారులపై పలు విధాలుగా ఒత్తిడి తెచ్చి ఎట్టకేలకు భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లో 22 మంది పారిశుద్ధ్య కార్మికులతో యూనిట్ ఏర్పాటు చేయడం జరిగింది.భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లో పారిశుద్ధ్య కార్మికులతో కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిఈ చందన,కాలనీ వాసులు సుధాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,తోట అంజి రెడ్డి,మోహన్ రెడ్డి,మనోహర్ రెడ్డి,సూర్య గోపాల్,వంశీధర్ రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,బజారు నవీన్ గౌడ్,రంగుల శేఖర్,వంశీ,శివ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**జనసముద్రం వెంకటాపురం జూన్ 13:**
ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి సి ఆర్ ఆర్ నిధుల నుండి రూ. 2 కోట్లు మంజూరు చేశారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని మరికాలలో గురువారం సిఆర్ఆర్ నిధుల నుండి మంజూరైన అభివృద్ధి పనులకు లాంఛనంగా నాయకులు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, అందులో భాగంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం ప్రత్యేక శ్రద్ధ వహించి, కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నారని నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కు అభినందనలు తెలిపారు. మండలానికి ఇంకా అదనపు నిధులు మంజూరు చేసి, మండల అభివృద్ధికి సహకరించాలని, నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మన్యం సునీల్, బాలసాని శ్రీనివాసరావు, పిల్లారిశెట్టి మురళి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పాఠ్య పుస్తకాల పంపిణీ



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.13) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025 - 2026 విద్యా సంవత్సరముకు గాను విద్యార్థిని,విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్,పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు విద్యార్థిని, విద్యార్థులకు గురువారం రోజున పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండమడుగు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం 100% రిజల్ట్స్ సాధించాం మీ పిల్లలకు ఎటువంటి లోటు లేకుండా మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తాం ప్రైవేట్ స్కూళ్లకు పంపించే బదులు ప్రభుత్వ స్కూలుకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ ఎరకల నవ్య,మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య, కనకబోయిన రాజ మల్లేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు,

## అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట - అంగన్వాడి బాట



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.13) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం గూడూరు అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా కిచెన్ గార్డెన్,పెరటి తోటల ప్రాముఖ్యత గురించి,ప్రీస్కూల్ నమోదు గురించి,ప్రీస్కూల్ అంగన్వాడి కార్యక్రమాలు ఆట,పాట ద్వారా విద్యను అందిస్తారని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిడి,నరసింహ,సూపర్వైజర్ లలిత,టీచర్లు రాధిక,శ్యామల,ఏఎల్ఎంఎస్ కమిటీ సభ్యులైన అంజలి మరియు తల్లులు పాల్గొనడం జరిగింది.

## తాండూరు మున్సిపల్ కార్యాలయంలో పలు సంక్షేమ పథకాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బిఎమ్ఆర్



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 13)**

తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో సంక్షేమ పథకాలు (200 యూనిట్ల కరెంట్,రూ.500 గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు) పథకాల అమలు తీరుపై మరియు తాండూరు పట్టణంలో అమృత్ 2.0, త్రాగునీటిపై రివ్యూ మీటింగ్ నిర్వహించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.పబ్లిక్ హెల్త్ ఈఈ ప్రభాకర్ రెడ్డి గారితో ఫోన్లో మాట్లాడి, నిధులు కేటాయించాలని కోరిన ఎమ్మెల్యే అనంతరం బస్ స్టాండ్ పక్కన సైడ్ డ్రైన్ నిర్మించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించిన స్థానిక ప్రజలు.వారి వినతిమేరకు సానుకూలంగా స్పందించి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్,తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు,యువనాయకులు తధితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం"

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 12**

మహబూబాబాద్ జిల్లా లో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, "ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం" పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మహబూబాబాద్ మరియు సిడబ్ల్యుసి మహబూబాబాద్ వారి అధ్వర్యంలో న్యాయస్థాన ప్రాంగణం నుండి తొర్రూర్ బస్టాండ్, తహసీల్దార్ కార్యాలయం మీదుగా కోర్ట్ వరకు జరిగిన ర్యాలీలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ పాల్గొని ప్రసంగిస్తూ ఈవిధంగా చెప్పడం జరిగింది. న్యాయ చైతన్య సదస్సుల ద్వారా అవగాహన కార్యక్రమములు ఏర్పాటు చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి మన వంతు కృషి చేయాలని వారు తెలిపారు, చాలావరకు తల్లిదండ్రులకు వారి ఆర్థికలేమి కారణంగా తమ పిల్లల్ని పనులకు పంపిస్తున్నారని అలా పిల్లల్ని పనులకు పంపించడం వలన వారి బాల్యం మొత్తం కూడా చదువు లేక క్రమశిక్షణ లోపించి చెడు అలవాట్లకు లోనై, భవిష్యత్తులో వారు సంఘవిద్రోశక్తులుగా మారే అవకాశం ఉంటుంది. అందుకని 14 సంవత్సరాల లోపు పిల్లలందరినీ తప్పని పరిస్థితుల్లో పాఠశాలలకు పంపించాలని, అలాకాకుండా పనులకు పంపించినట్లైతే పంపించినవారు మరియు పనిలో పెట్టుకున్నవారు ఇద్దరు కూడా శిక్షార్హులేనని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రధాన న్యాయమూర్తి పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి మురారి, అదనపు జూనియర్స్ కృష్ణ తేజ్, సిడబ్ల్యుసి చైర్పర్సన్, నాగవాని జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ప్రేమ్ చంద్ మరియు సభ్యులు ప్రభుత్వ న్యాయవాది నగేష్ కుమార్, సీనియర్ న్యాయవాదులు, మహబూబాబాద్ జిల్లా కోర్టు కార్య నిర్వహణ అధికారి క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది మరియు సఖీ, భరోసా, సత్యార్థి కైలాష్ ఫౌండేషన్ మొదలైన మహిళా సంబంధ శాఖల సభ్యులతో పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

## హైదారాబాద్ లో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కి వికలాంగుల హక్కుల పోరాట ఆధ్వర్యంలో సన్మాన సభకు లక్షలాదిగా తరలిరండి : గడ్డం కాశిం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 12**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక మంద కొమురమ్మ కాలనీలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశం వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విహెచ్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి గడ్డం ఖాసిం పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరముల నుండి చేసిన అనేక సేవలను గుర్తించి దేశంలోనే గర్వించదగ్గ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డుని రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి ఈ నెల 19న హైదరాబాదులో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ సన్మాన సభ జరగనుంది ఈ సన్మాన సభకు జిల్లాలో ఉండబడిన వికలాంగులంతా అధిక సంఖ్యలో తరలివచ్చి సన్మాన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, మందకృష్ణ మాదిగ మన వికలాంగులకు ఆత్మబంధువుగా ఎంతో మేలు చేసి మనకు పెద్దదిక్కు గా నిలిచిన మన అన్న కి పద్మశ్రీ అవార్డు రావడం అందరికీ గర్వకారణం మనకోసం అంత త్యాగం చేసిన అన్నగారికి సన్మాన సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెలగోల వెంకన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జరిపోతుల నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి భూక్య వెంకన్న, గుగులోతు మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొలుగురి కుమార్, జిల్లా కార్యదర్శి బైగల్ల సహదేవ్, కొండ వెంకటేశ్వర్లు, బుడిగ శ్రీరాములు, గుర్రం ప్రభాకర్, గుండాల రవికుమార్, రుద్ర తిరుపతి, మాలోత్ చంద్రశేఖర్, జల్లె ఉపేందర్, సుమతి, రమాదేవి, రేణుక చెడుపాక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు,

## పేదవారి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరింది - ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 13)**

తాండూరు పట్టణంలోని వీరశైవ ఫంక్షన్ హాల్ లో తాండూరు మండలానికి సంబంధించిన 618 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను తీసుకున్న లబ్ధిదారులు (మహిళలు) ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఇళ్ళు ఉండాలనే స్వప్నం కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని తెలిపారు.నేను గెలిచిన రోజు ఆనందం కంటే,ఈ రోజు ఇంత మంది మహిళా సోదరీమణులకు ఒక అన్నలా,తమ్ముడిలా ఇండ్లు ఇస్తున్నానంటే ఇంతకు మించిన ఆనందం వేరొకటి లేదని అన్నారు.ఇది దేవుడు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నాననీ అన్నారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం కట్టిస్తాం అన్నారు.ఏ ఒక్క ఊళ్ళో కట్టలేదని అని పెర్కొన్నారు. నియోజకవర్గంలో ఇల్లు లేని వారు ఎవ్వరూ ఉండొద్దు అనేదే నా కళ అని అన్నారు.సీఎం మనకు దగ్గరగానే ఉన్నారు ఎక్కువ ఇండ్లు తెచ్చుకుందా%శీ% అని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు డబ్బులు ఎవ్వరికి ఇవ్వకుడదని అన్నారు.నాలుగు విడతల్లో రూ.5 లక్షలు అందిస్తామని తెలిపారు.మొదటి బిల్లు - బిస్మెంట్ నిర్మించిన తర్వాత 1 లక్ష, రెండవ బిల్లు - గోడలు కట్టిన తర్వాత 1 లక్ష,మూడవ బిల్లు - స్లాబ్ వేసిన తర్వాత 2 లక్షలు,నాల్గవ బిల్లు - ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత 1లక్ష అందిస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలు పేదలకు చేరాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. తాండూరు కు దాదాపు 1000 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్, డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, తాండూరు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల, గ్రామ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

## పెద్దేముల్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణి చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- పాల్గొన్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూన్13)**

పెద్దేముల్ మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకి ప్రొసీడింగ్స్ పంపిణి కార్యక్రమములో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎడ్ల బండిపై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నుండి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల పక్ష పాతి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అర్హులైన నీరుపేదలందరికి దశల వారిగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తుందని అన్నారు.అందులో భాగంగానే మొదటి విడతలో ఇండ్లు మంజూరైన లబ్దిదారులకి ప్రొసీడింగ్స్ పంపిణి చేస్తున్నామని తెలిపారు.అనంతర%శీ% ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత మాట్లాడుతు ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యం అని పేర్కొన్నారు.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేయడం చాలా సంతోషకరం అని అన్నారు. ఇది ఒక పండగ వాతావరణంగా ఉందని పెర్కొన్నారు.ఈ పండగకు వరుణ దేవుడు కూడా వచ్చిండు.దశల వారిగా నియోజకవర్గంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తేలిపారు.ఇందిరమ్మ ఇండ్లు కట్టినవారికి (అర్హులకు) బిల్లులు ఇప్పించే బాధ్యత నాదని అన్నారు.ప్రతి సోమవారం రోజు క్యాంపు ఆఫీసులో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహిస్తాననీ తెలిపారు.ఈ రోజు ప్రొసీడింగ్ లు తీసుకున్న వారు రేపటి నుండి ముగ్గు పోసి ఇండ్ల నిర్మాణం చేసుకోవాలని సుచించారు. భూమి, ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తేలిపారు. మొన్ననే కోట్పల్లి ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ.90 కోట్లు సీఎం రేవంత్ రెడ్డి,స్పీకర్ ప్రసాద్ కుమార్ సహకారంతో మంజూరు చేయించానని అన్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా పెద్దేముల్ మండలంలో దాదాపు 14 గ్రామాల రైతులకు లబ్ది చేకూరుతుందని తేలిపారు.పెద్దేముల్ ఎంపీడీవో కార్యాలయంలో 426 మంది లబ్దిదారులకి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండలం ప్రత్యేక అధికారి సత్యనారాయణ,పెద్దేముల్ తహశీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపిడివో రతన్ సింగ్,కోట్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య,వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కన్వీనర్ రియాజ్,ఎ బ్లాక్ పార్టీ ప్రెసిడెంట్ లోంక నర్సిములు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండాపురం గోపాల్,వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల కుమార్,గ్రామకమిటీ అధ్యక్షులు నర్సిములు,మాజీ ఎంపీటీసీ విద్యాసాగర్, రవిశంకర్,గోపాలకృష్ణ,ముజీబ్ పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో ఘనంగా కూటమి ప్రభుత్వ విజయోత్సవం

ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్ ,జూన్ 13:

రాష్ట్రంలో కూటమి, ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఒంటిమిట్టలో గురువారం తెలుగుదేశం పార్టీ తెలుగు తమ్ముళ్లు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు ఒంటిమిట్ట మండల పరిధిలోని టిడిపి నేతలు ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయం వెనుక గల టిడిపి జెండా వద్ద కూటమి ప్రభుత్వ ఏడాది సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఏడాది పాలనపై విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధాని మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారువారు మాట్లాడుతూ టిడిపి



అధినేత నారా చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, వృద్ధాప్య పింఛన్ల పంపిణీ హామీలను నెరవేర్చారన్నారు. ప్రస్తుతము తల్లికి వందనం పథకం కింద ఒక్కో పిల్లవాడికి 15వేల రూపాయల చొప్పున ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని వారు వెల్లడించారు. అన్ని హామీలను నెరవేరుస్తూ అన్ని రాష్ట్రాలలో కెల్లా తెలుగుదేశం ప్రభుత్వం ముందంజలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కార్యదర్శి రాష్ట్ర బి రామదాసు, బీసీ సెల్ టిడిపి అధ్యక్షులు ఎన్ వి రమణ, మండల ఉపాధ్యక్షులు మౌలాలి, మాజీ సర్పంచ్ భాష, మండల తెలుగు రైతు అధ్యక్షులు చామసుబ్బారెడ్డి, ఒంటిమిట్ట గ్రామ కమిటీ అధ్యక్షులు పి సుబ్బరాయుడు, మండల ప్రధాన బీసీ సెల్ కార్యదర్శి మాజీ సర్పంచ్ నర్సింలు లక్ష్మిరెడ్డి, పెన్న పేరూరు సర్పంచ్ లక్ష్మీనరసయ్య, చంద్రపాలెం చిన్నారి, కాటిక వెంకటరమణ, అప్పయ్య, ఐవారయ్య, శివ, రమేష్, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ శ్రీహరి, కూటమి నాయకులు చెరువు చైర్మన్ గంగిరెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు, రామ సుబ్బారెడ్డి, ఒంటిమిట్ట నాయకులు ఏవి సుబ్బయ్య, రాజారెడ్డి, రామాంజనేయులు, కత్తి ఐవరయ్య, కత్తి చంద్ర, నరసింహులు, విష్ణు, నాగరాజా, మస్తాన్, శివశంకర్, శంకర్ రాజు, ప్రసాద్, శివ, పుల్లయ్య, రాయిని వెంకటరమణ, పెంచలయ్య, నరసయ్య, వెంకటసుబ్బయ్య, నరేష్, రోశయ్య, మల్లేశు యాదవ్, పిచ్చి యాదవ్, నాగరాజు, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కొత్తపల్లి పాఠశాలకు తాళం వేసి నిరసన గ్రామస్తులు

ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూన్ 13

ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లి గ్రామములో పాఠశాలకి తాళాలు వేసి గ్రామస్తులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. పాఠశాల గేటు వద్ద బైఠాయించారు. గత ఏడాది ఒకటో తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు తరగతులు నిర్వహించే వారిని, ప్రస్తుతం ఐదు తరగతులకే కుదించడం పట్ల గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పాఠశాలలో ఉన్న పిల్లలను ఇతర పాఠశాలకు ఎలా కలుపుతారని, దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలలకు వెళ్లేటప్పుడు ఏవైనా ప్రమాదాలు సంభవిస్తే ఎవరు జవాబుదారి అని ప్రశ్నించారు. చిన్న కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 115 మంది విద్యార్థులు ఉండేవారని అన్నారు. చిన్న కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాల దాదాపు 70




సంవత్సరాల నుండి ఉన్నదని అన్నారు. ఏళ్ల తరబడి ఉన్న తరగతులను తొలగిస్తే ఊరుకునేది లేదని, ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ నేపథ్యంలోస్కూలు యాజమాన్య చైర్మన్ గౌతమి రాజేష్ శ్రీకాంత్ సుబ్బయ్య గ్రామస్తులు మూకంబడిగా పాఠశాల వద్దకు వెళ్లి గేటుకు తాళాలు వేసి నిరసన వ్యక్తి తిరిగి 8 తరగతులు నిర్వహించాలని నినాదాలు చేశారు. కనీసం ఏడవ తరగతి వరకైనా తరగతులను నిర్వహించాలని, లేకపోతే పాఠశాలకు పిల్లలను పంపించమని, టీసీలు కూడా తీసుకోమని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల తాసిల్దారు దామోదర్ రెడ్డి, డీఈవో శంషుద్దీన్, డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి, ఎంఈఓ జి వెంకటసుబ్బయ్య , స్కూల్ హెడ్మాస్టర్, ఒంటిమిట్ట ఇన్చార్జి ఎస్సై రఫీ, ఒంటిమిట్ట పోలీసులు రంగ ప్రవేశం గావించారు. ఎంత నచ్చ చెప్పినప్పటికిని వారు వినకపోవడంతో అధికారుల దృష్టికి సమస్యను తీసుకుపోతామని వారికి హామీ ఇచ్చారు. ఒంటిమిట్ట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, గ్రామస్తులు అధికారులతో చర్చలు నిర్వహించారు. పాఠశాలలో తిరిగి తరగతులను ఏర్పరిచే వరకు తమ పిల్లలను పాఠశాలకు పంపించమని తెగేసి చెప్పారు. ఈ నేపథ్యంలో చర్చలు విఫలం కావడం కోసమెరుపు.

# 13వ వార్డు లో దొంగతనం చేసిన దొంగ ను సీసి కెమెరాల ద్వారా పట్టుకున్న పోలీసులు

జనసముద్రంన్యూస్, జూన్ 13, మాచెర్ల

మాచర్ల పట్టణం 13వ వార్డు, రైల్వే స్టేషన్ ఎదురు కారం మిల్లు బజార్లో నివాసం ఉంటున్న ఫిర్యాది అయిన కొమర మల్లేశ్వరి భర్త విజయ్ కుమార్, 70 సంవత్సరాలు, కులం గౌడ అను ఆమె ది 03.06.2025 వ తేదీ రాత్రి సుమారు 7.30 గంటలకు ఫిర్యాది ఇంట్లో ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన వెనకాలే వచ్చి తన మెడలోని 4 సవర్ల బంగారపు గొలుసును లాక్కొని మోటార్ సైకిల్ పై పారిపోగా, పోలీస్ స్టేషన్ కి వచ్చి రిపోర్టు ఇవ్వగా పోలీసు వారు కేసు నమోదు చేసినారు. పల్నాడు జిల్లా ఎస్పీ ఉత్తర్వులమేరకు, ఎస్ డి పివో గురజాల అధ్వర్యంలో సిఐ పి. ప్రభాకరరావు. ఎస్ఐ టి. వెంకట రమణ మరియు ఎస్ఐ జి. సంధ్య రాణి లు వేరువేరు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేస్తూ



టెక్నాలజీని (సీసి కేమరాస్) ఉపయోగించి ముద్దాయి అయిన షేక్ జానీ తండ్రి చిన్న వలి. 37 సం.లు, కులం ముస్లిం, గురజాల గ్రామం మరియు మండలం అను అతనిని గురువారం పార్క్ సెంటర్, మాచర్ల టౌన్ నందు అదుపులోకి తీసుకొని విదారించగా ముద్దాయి వద్ద నుండి 1) సిఆర్.నెం.136/2022 కేసులో 3 సవర్ణ బంగారపు నల్లపూసల గొలుసు, 2) సిఆర్.నెం.138/2024 2 4 , 3) సిఆర్.నెం.148/2024 2 40 4) సిఆర్.నెం. 87/2025 కేసులో 32 గ్రాముల కలిగిన ఒక



బంగారపు డాలర్ కలిగిన చైన్ ను అతని వద్ద నుండి రికవరీ చేయడమైనది. రికవరీ చేసిన 128 గ్రాములు బంగారపు వస్తువుల విలువ 10,24,000/-. ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టు నందు హాజరు పర్చడమైనది. ముద్దాయిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి ఫిర్యాది సొమ్మును రికవరీ చేయుటలో చాకచక్యం చూపిన సిఐ పి.ప్రభాకరరావు, ఎస్ఐ టి. వెంకట రమణ మరియు ఎస్ఐ జి. సంధ్య రాణి ను ఉన్నతాధికారులు ప్రశంసించారు.

# జేఎంజే వృద్ధాశ్రమంలో ఘనంగా జరిగిన కుక్కమూడి ప్రసాద్ జన్మదిన వేడుకలు

జనసముద్రంన్యూస్, జూన్ 13, దుర్గి మండలం

ది.12- 06-2025 గురువారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి లోని జేఎంజే వృద్ధాశ్రమం నందు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షుడు , దళిత బహుజన నాయకుడు, దళిత బహుజన ఉద్యమ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంబేద్కర్ ఆశయాలకు వారసుడు కుక్కమూడి ప్రసాద్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన దుర్గి లోని జేఎంజే వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా పాస్టర్ కుక్కమూడి ప్రదీప్ కుమార్ ప్రార్థనలు చేసి ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా దుర్గి ఎంపిపి సునీత సాయి శంకర్ పాల్గొని మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పనిచేస్తూ ప్రజల మధ్య ఉంటూ ప్రజాదరణ కలిగిన దళిత బహుజన యంగ్ డైనమి క్ లీడర్ కుక్కమూడి ప్రసాద్ అని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు



మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఎప్పుడు సంతోషంగా నవ్వుతూ ఆనంద జీవితం గడపాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ జేఎంజె దుర్గి వృద్ధాశ్రమం నందు నా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని నా జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కూటమి నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొదటగా కుక్కమూడి ప్రసాద్ బర్త్ డే కేకు కట్ చేశారు.



అనంతరం జే ఎం జె వృద్ధాశ్రమంలో ఉన్న 30 మంది వృద్ధులకు రొట్టెలు,అరటి పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో దుర్గి ఎంపిపి సునీత సాయి శంకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు లింగా రమేష్, టిడిపి దుర్గి మండల పార్టీ అధ్యక్షుడు జానకి రామయ్య, బిజెపి జిల్లా నాయకులు వెలిదండి శ్రీనివాసరావు ,జే ఎం జె సిస్టర్ సహాయ, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు ముటుకూరు జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కు మరియదాసు, కుక్కమూడి బద్రి, కుక్కమూడి బెన్యామీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కదిరి పట్టణ శాఖలో నూతన నియామకాలు..!

కదిరి,జన సముద్రం న్యూస్, జూన్ 13:-

బిజెపి కదిరి పట్టణ అధ్యక్షులు పీట్ల రామక్రిష్ణ అధ్యక్షతన కదిరి పట్టణ శాఖలో రెండవ విడత నియామకాలు చేపట్టడం జరిగింది.ఇందులో కదిరి పట్టణ ఉపాధ్యక్షులు గా కంప శ్రీను,పట్టణ కోశాధికారి గా ఏ సి బాలాజి లను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్,ఇడగొట్టు అశోక్ కుమార్,కృష్ణవేణి అమ్మగారు,ఖద్దర్ వెంకటరమణ,బుడగల హరీష్ బాబు,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఒంటిమిట్ట తాహసిల్దార్ దామోదర్ రెడ్డికి ఘనంగా సన్మానం

ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, జూన్ 13:



ఒంటిమిట్ట తాహసిల్దారుగా దామోదర్ రెడ్డి నూతనంగా బాధ్యతలను చేపట్టారు.. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు తహసిల్దార్ కార్యాలయం వద్ద నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ ను గురువారం ఘనంగా సత్కరించారు. ఆయనకు శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్, టిడిపి సీనియర్ నేత ఎస్వీ రమణ, టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, ఎం వి రమణ, లాయర్ రామదాసు, కత్తి చంద్ర ఉన్నారు.

# ప్రజాపాలన లో విజయవంతంగా కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా పలకలు పంపిణీ





జనసముద్రంన్యూస్, జూన్ 13, మాచర్ల

కూటమి ప్రభుత్వం విజయం సాధించి 12.6.2025 గురువారం నాటికి ఒక సంవత్సరం అయిన సందర్భంగా మాచర్ల పట్టణం లోని వేంకటేశ్వర మహాల్ వద్ద కేక్ కట్ చేసి మంజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి సీనియర్ నాయకులు జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ప్రజాపాలనలో విజయవంతం గా సంవత్సరం పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వానికి హార్దిక శుభాకాంక్షలు





జనసముద్రంన్యూస్, జూన్ 13, మాచర్ల

ఏపీ లో కూటమి ప్రభుత్వం విజయం సాధించి 12.6.2025 నాటికి ఒక సంవత్సరం అయిన సందర్భంగా మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్క్ సెంటర్ లో మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి మహిళా కార్యకర్తలు టిడిపి కౌన్సిలర్స్ , అభిమానులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం

జనసముద్రంన్యూస్, జూన్ 13, మాచర్ల



మాలమహానాడు మాచర్ల పట్టణ కమిటీ అధ్యక్షులు దొడ్డా. చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో 2025వ సంవత్సరానికి గాను 10వ తరగతి ఫలితలాలో అత్యంత ప్రతిభ కనపరచి పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా ప్రతిభ అవార్డు అందుకున్న చిరంజీవి చింతమళ్ళ. శశాంక్ (చింతమళ్ళ. కోటేశ్వరరావు- ఉషారాణి) మరియు నాగేండ్ల. విజయ శ్రీ సాయి తేజస్విని, (నాగేండ్ల.వెంకటేశ్వర్లు-పిచ్చమ్మ), అలాగే మాచర్ల పట్టణ 25వ వార్డు కు చెందిన దొడ్డా. గోపి దొడ్డా.శ్రీనివాసరావు (లేటు)- లక్ష్మి ) మరియు వారి తల్లి దండ్రులను మాల మహానాడు మాచర్ల పట్టణ కమిటీ గురువారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో చింతమళ్ళ. శ్రీనివాసరావు, షోషల్ మీడియా ఇంచార్జి దొడ్డా. సాంబశివరావు, చందవరపు. రవికుమార్, హెన్రి, పున్నారావు, విజయ్, రాయవరం గ్రామానికి చెందిన దశరథ్, పట్టణ మాల సోదరులు, 25 వ వార్డు అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే స్వర్ణాంధ్ర సుపరిపాలన సాధ్యం

- **కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే స్వర్ణాంధ్ర సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలతో కలసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గురువారం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని పేర్కొన్నారు.వైసిపి ప్రభుత్వం చెసిన అప్పుల భారం నుంచి కూటమి ప్రభుత్వం బయట పడి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో రూ 3000 లు ఉన్న పించన్ ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ 4000 లకు పెంచి ప్రతి నెల సూర్యుడు అస్తమించేలోగా పేదలకు అందజేస్తోందని తెలిపారు.మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందజేస్తోందని అన్నారు.నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ద్వారా 16,346 టీచర్ పోస్టులను భర్తీ చేపడుతోందని పేర్కొన్నారు.ఈరోజు తల్లికి వందనం పథకం ద్వారా తల్లి ఖాతాలో రూ 15 వేలు జమ చేసినట్లు తెలిపారు.ఈ నెల 21 న అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాలో రూ.7వేలు ప్రభుత్వం జమ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు చిరకాలం గుర్తు పెట్టుకోవాలని కోరారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం సర్వనాశనం అయిందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లు లాగా అమలు చేస్తోందని అన్నారు.ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ ప్రగతికి అన్ని విధాలుగా అండగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోడీని ప్రజలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామాంజినేయులు,రామారావు,లక్ష్మీపతి,గంగాధర్ నాయుడు,సామకోటి ఆదినారాయణ,విజయకుమార్,శ్రీరామ్ రెడ్డి,శ్రీరామ్ నాయక్,బొమ్మయ్య,బెస్త చలపతి,టీడీపీ యువ నాయకుడు అంబులెన్స్ రమేష్,బిజెపి నాయకులు లాయర్ హరికృష్ణ,పుట్టపర్తి బిజెపి నగర అధ్యక్షుడు రామాంజినేయులు,సూర్యనారాయణ,టీడీపీ మహిళా నాయకురాలు భాగ్య, మాధవి,రాధ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమ అభివృద్ధికి కృషి చేయండి

- మెప్మా పిడి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, జూన్ 13:-**
మహిళా సంక్షేమాభివృద్ధికి పాటుపడాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మేప్మా అధికారులకు సూచించారు. పుట్టపర్తి లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఎదురుగా పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలోని పీడీ నూతన కార్యాలయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాలను పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని వీటిని ప్రజలకు తెలియజేశాల్సిన బాధ్యత మహిళా సంఘాలపై ఉందన్నారు.మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు రామాంజనేయులు, రామారావు, లక్ష్మీపతి, గంగాధర్ నాయుడు, సామకోటి ఆదినారాయణ, లాయర్ హరికృష్ణ, సూర్యనారాయణ, రామాంజనేయులు, అబ్దుల్లా, శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.



**ఐసిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**
పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సందర్శించారు.ఐసిడిఎస్ కార్యాలానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డికి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి పిడి శ్రీదేవి పుష్పగుచ్చం అందించి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో చాలా చోట్ల అంగన్వాడి కేంద్రాల్లో పర్యవేక్షణ కరువైందని ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా గర్భిణీ మహిళకు,బాల బాలికలకు అందజేయాలని ఎమ్మెల్యే ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ అంగన్వాడి కేంద్రాలు అవసరమో తనకు వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు తీసుకుంటున్న చర్యలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు.చిన్నారులకు,గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమ అభివృద్ధికి ఎన్నో కోట్లు ఖర్చు చేస్తోందని వీటిని సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత మహిళా శిశు సంక్షేమ అధికారులపై ఉందని గుర్తు చేశారు. అంగన్వాడి కేంద్రాలను అధికారులు అప్పుడప్పుడు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు.

**పుట్టపర్తి ఖజానా కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**
పుట్టపర్తి లోని జిల్లా ట్రెజరీ కార్యాలయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి సందర్శించారు.పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో రిజిస్ట్రేషన్ అవుతున్న భూములకు రావాల్సిన ప్రభుత్వ నిధులు పుట్టపర్తి జిల్లా ఖజానా కార్యాలయంలో సుమారు ఐదు కోట్లకు పైగా నిధులు నిలిచిపోయాయని ఆ నిధులను పుట్టపర్తి మున్సిపాలిటీ కార్యాలయానికి బదిలీ చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఖజానా అధికారులకు సూచించారు. గత కొన్ని ఏళ్లుగా పుట్టపర్తి మున్సిపాలిటీకి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి రావాల్సిన ప్రభుత్వ ఆదాయ ఫీజు జిల్లా ఖజానా కార్యాలయంలో పెండింగ్ లో ఉందని ఆ నిధులను పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి మళ్లించాలని కోరారు. మరో ఐదు మాసాల్లో పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ శతజయంతి వేడుకలు రానున్నాయని గుర్తు చేశారు. పుట్టపర్తి లో రోడ్లు త్రాగునీరు వీధిలైట్లు నగర పరిశుభ్రత పట్టణసుంద్రీకరణ పనుల కోసం నిధులు అవసరమని వెంటనే బుక్క పట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి జిల్లా ట్రెజరీ కార్యాలయానికి జమ అయిన ప్రభుత్వ నిదులు సకాలంలో పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి విడుదల చేయాలని ఎమ్మెల్యే జిల్లా ట్రెజరీ అధికారికి ప్రత్యేకంగా కోరారు.జిల్లా ఖజానా కార్యాలయంలో ఉన్న రిజిస్ట్రేషన్ భూముల నుంచి కట్టించుకున్న ప్రభుత్వ ఆదాయ ఫీజును ఆరు నెలలకు సంబంధించిన నిధులను వెంటనే పుట్టపర్తి మున్సిపాలిటీకి విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన బకాయిలను దశలవారీగా అందజేస్తామని ఎమ్మెల్యేకు భరోసా ఇచ్చారు.

# కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట.



**పుల్లల చెరువు, జూన్13 జనసముద్రం న్యూస్.**
కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల.ప్రసాద్ అన్నారు.మండలకేంద్రమైన పుల్లల చేరువు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను గురువారం పంపిణీచేశారు. ఈ సందర్భంగా పయ్యావుల. ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం, పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అధికారంలోకొచ్చిన సంవత్సరంలోపే ఎన్నోపథకాలు ప్రవేశపెట్టిందన్నారు. పాఠశాలల్లో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీచేయడం శుభపరిణా మమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొనిబాగా చదవాలనే ఉద్దేశ్యంతో తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిందన్నారు. 1 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదివే ఒక్కొక్క విద్యార్థికి 15 వేల రూపాయల చొప్పున వారి తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందన్నారు. సచివాలయాల వద్దకు వెళ్లి పథకానికి అర్హులయ్యేందుకు సమాచారం తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలన్నారు.పాఠశాలలు తెరవక ముందే పిల్లలకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు.ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నా యని ఆయన తెలిపారు. కూటమి నాయకులు,ఉపాధ్యాయులు విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రభుదేవ్, విద్యాకమిటీ చైర్మన్ కొలుకులూరి. కృష్ణయ్య, జనసేన నాయకులు దాసి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మునగసాగు ఆరోగ్యానికి మేలు ప్రాజక్ట్ మేనేజర్ గంగార్జున



**జనసముద్రం అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం జూన్ 12**
మునగసాగు ఆరోగ్యానికి మేలని జీవనోపాధుల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ గంగార్జున తెలిపారు.అన్నమయ్య జిల్లాలో వీరబల్లి, కే.వి.పల్లి మండలాలలో ఒక మండలాన్ని మోడల్ మండలంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.మండలానికి 100 ఎకరాలు సాగు చేసిన మండలాన్ని మోడల్ గా తీసుకొని మునగ ప్రోసోసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి మునగ రైతులకు కావసిన అన్నిరకాల సహకారం పెరియాకులం లోని మునగ వ్యవసాయ సంస్థలతో అందించడం జరుగుతుందన్నారు.మునగ ఆకులతో సుమారు 100 రకాల ఆహార పదార్థాలు తయారై విదేశాలలో మంచి గిరాకీ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏపియం ఖాదర్ వలి,సీసీ లు సుధాకర్,నాగేంద్ర,రైతు సమాఖ్య మండల యాంకర్ పర్సన్ అనిత,అకౌంటెంట్లు రాజు,మరియమ్మ పాల్గొన్నారు.

## కదిరి- మదనపల్లి జాతీయ రహదారిలో ఘోర రోడ్ ప్రమాదం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 13:-**
అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలం వేపూరుకోట పంచాయతీ ఆవులవారిపల్లి క్రాస్ వద్ద లారీలోని పైపులు బొలెరో వాహనంపై పడడంతో అక్కడికక్కడే ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.సంఘటన స్థలానికి ములకలచెరువు పోలీసులు చేరుకొని ట్రాఫిక్ నియంత్రించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే స్వర్ణాంధ్ర సుపరిపాలన సాధ్యం

**చిలమత్తూరు జనసముద్రం న్యూస్ జూన్ 13**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తీ చేసుకొన్న శుభ సందర్భంగా చిలమత్తూరు మండల కేంద్రల్లో కూటమి టీడీపి, జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తలు కలిసి. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాల వేసి నివాల్లు అర్పించి అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఓకరు స్వీట్లు తినుపించుకొని సంబరాలు చేసుకొన్నారు .ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరంలో కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగింది ఒక వైపు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంన్నీ ఎదురుకొంటున్న ఇటు రాష్ట్ర అభివృద్ధితో పాటు అటు రాష్ట్ర ఆదాయా వనరులను సృష్టిస్తు ఎక్కడ ఇచ్చిన హామీలను మాట తప్పకుండా సంవత్సర కాలంలో వృద్దులకు 4000/ పెన్షన్ కానీ, దీపం2 పథకమ్ కానీ, రాష్ట్ర వ్యాప్తంగా డొక్కా సీతమ్మ అన్నా క్యాంటీన్లు కానీ, పల్లె పల్లె పల్లెకు సిసి రోడ్లు నిర్మాణం కానీ, అలాగే ఈ రోజు స్కూల్లు పునః ప్రారంభం అవగానే, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్న ఒక్క ఒకరికి 15000 రూ/తల్లికి వందనం పథకం కానీ, అదే విదంగా స్కూల్ విద్యార్థులకు మధ్యన బోజనం కు ఈ రోజు నుండి సన్నబియ్యం పంపిణీ చేయడం గాని ఇలా ఇంకా ఎన్నో అనేక పథకాలను అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం, అలాగే మా హిందుపురం నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మండలంలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి అయ్యాయి చిలమత్తూరు మండలాన్ని ఇండస్ట్రీయల్ హబ్ గా మార్చుడానికి కృషి చేస్తున్న నందమూరి బాలకృష్ణ జనసేన పార్టీ తయుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము .ఈ కార్యక్రమంలో టీడీపి కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు చిలమత్తూరు జనసేన పార్టీ కన్వీనర్ చిన్న ప్రవీణ్ జిల్లా కార్యదర్శి రమణ, మండల కమిటీ సభ్యులు లక్ష్మణ్ మూర్తి, అంజినీయలు, వెంకటాద్రి, జగదీష్, సోము, రమేష్ రెడ్డి, శివ కుమార్, శినప్ప, అరుణ్, టీడీపి, సీనియర్ అంజినప్ప, బేకరీ గంగాధర్ గౌరి శంకర్, లక్ష్మీనారాయణ యాదవ్, తిప్పారెడ్డి, శ్రీదేవి, చేన్నమ్మ, లక్ష్మిదేవి, చంద్ర కృష్ణమూర్తి, రాజు, నాగేంద్ర, మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఎగువ పల్నాడు పురోగమిస్తోంది..!





- రూ.1583 కోట్లతో ఎన్నడూలేని అభివృద్ధి
- రూ. 241 కోట్లతో సంక్షేమం
- జీవనాడి వరికపూడిశెలకు శంకుస్థాపన
- ప్రభుత్వ విద్యకు పెద్దపీఠ వేస్తూ..ప్రోత్సహాకాలు!
- విజయోత్సవ సభలో ఎమ్మెల్యే జూలకంటి

**జనసముద్రంన్యూస్, జూన్ 13, మాచర్ల :**
ఎగువ పల్నాడు గా ఉన్న మాచర్ల నియోజకవర్గం నలువైపులా పురోగమిస్తుందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనా కాలాన్ని దిగ్విజయంగా పూర్తిచేసుకుని.., ప్రాంతాల ప్రగతే ధ్యేయంగా ముందుకు వెళుతున్న శుభ సందర్భంగా మాచర్ల నియోజకవర్గం వ్యాప్తంగా గురువారం విజయోత్సవ సంబరాలు అంబరాన్ని తాకాయి. మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పట్టణ కూటమి నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సంబరాల్లో ఎమ్మెల్యే జూలకంటి హాజరై.., భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమం ఉద్దేశించి వేదికపై మాట్లాడారు.

**రూ.1583 కోట్లతో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి..!**
మాచర్ల నియోజకవర్గ పరిధిలో గతంలో కనీవినీ ఎరుగని రీతిలో ఏడాది కాలంలోనే రూ. 1583 కోట్ల రూపాయల నిధులను సాధించి.., రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి పేర్కొన్నారు. మరోవైపు సంక్షేమం విషయంలో కూడా రాజీ పడకుండా ఏడాది కాలంలో దాదాపు రూ. 250 కోట్లతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, దాదాపు రూ.6 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత, అన్నా క్యాంటీన్ ఏర్పాటు, మహిళలకు ఉచిత కుట్టు మిషన్ వంటి సంక్షేమ కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన వెల్లడించారు. పల్నాడు ప్రజల జీవనాడి వరికపూడిశెల కు అతిత్వరలో శంకుస్థాపన చేసి.., తాగు,సాగు జలాలను ప్రజల చెంతకు తీసుకొచ్చి చింత తీరుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**నిధుల ప్రవాహం ప్రవహించిన తీరు..!**
మాచర్ల నియోజకవర్గ పరిధిలో మారుమూల గ్రామాలకు, మున్సిపాలిటీకి తాగునీరు అందించే సంకల్పంతో దాదాపు రూ.984 కోట్లతో జల్ జీవన్ మిషన్, అమృత స్కీము ద్వారా నిధులు వెచ్చించినట్లు ఎమ్మెల్యే జూలకంటి పేర్కొన్నారు. అలానే రూ. 452 కోట్లతో ఆర్ అండ్ బి నిధులు ద్వారా దావుపల్లి జాతీయ రహదారి నిర్మించామని, విద్యా-వైద్య రంగాలకు దాదాపు రూ. 45 కోట్లు వెచ్చించామన్నారు. అంతేకాక వ్యవసాయ రంగానికి 22. 15 కోట్లు, రూ. 24 కోట్లతో పంచాయతీరాజ్ శాఖ నిధులతో సీసీ, తారు, గ్రావెల్, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు చెప్పడం జరిగిందన్నారు. నాగార్జున సాగర్ పర్యటక రంగానికి పెద్దపీఠ వేస్తూ దాదాపు రూ. 25 కోట్లతో అభివృద్ధి పనులు, గిరిజన సంక్షేమం కోసం దాదాపు రూ.22 ఖర్చు చేశామన్నారు.

**సంక్షేమం కాగితాల్లో కాదు కళ్లముందు..!**
సంక్షేమం అంటే కాగితాలలో కాకి లెక్కల్లో చూపడం కాదని.., ప్రజల కళ్ళకు కనిపించేలా పని చేసి చూపడమని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. ఏడాది కాలంలో ప్రతి నెల నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపు 41,749 మంది లబ్ధిదారులకు రూ. 235 కోట్లు పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు. అలానే ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ. 6 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇంకో వైపు అన్నక్యాంటీన్లు, ఉచిత కుట్టుమిషన్లు, యువతకు జాబ్ మేళా, సీడ్ ఏపీ ద్వారా శిక్షణ తరగతులు, మత్స్యకారులకు పింఛన్, ప్రభుత్వ విద్యకు పెద్ద పీఠవేసేలా పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ.10 లక్షలకు పైగా ఆర్థిక సాయం వంటివి గతంలో ఎన్నడూలేని అనేక సంక్షేమ కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వంలో శ్రీకారం చుట్టగలిగామని ఆయన చెప్పారు.

**సంక్షేమం గురించి సైకోలకు ఏం తెలుసు..?**
సంక్షేమం గురించి సైకోలుకేం తెలుసునని జగన్ రెడ్డిని ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి చురకలంటించారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెనువెంటనే రాజధాని అమరావతి, పోలవరం పనులు పరుగులు పెడుతున్నాయని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను స్టీల్ హబ్ గా మలచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఆయన చెప్పారు. ఒక విధ్వంసం పాలకుడికి, విజనరీ లీడర్ కు ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రాంతాల మధ్య, కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు రేపుతూ జగన్ రెడ్డి చేస్తున్న రాజకీయాలను మేధావులు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో పిన్నెల్లి సోదరులు అలజడి సృష్టిస్తున్నారని.. రాక్షస సోదరుల మాటలు వింటే.., ఎంతటి వారైనా జైలుపాలు కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడివాడలో రెపరెపలాడిన పసుపు జెండా..

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూన్. 13.**
పూర్తిస్థాయిలో గుడివాడ అభివృద్ధి చెందే వరకు నాకు సంతృప్తి ఉండదు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడలో రెపరెపలాడిన పసుపు జెండా.... ఘనంగా టిడిపి తొలి ఏడాది విజయోత్సవాలు... గుడివాడలో పండగ వాతావరణం ఉత్సవంలా జరిగిన విజయోత్సవ బైక్ ర్యాలీలో.... వేలాదిగా పాల్గొన్న కూటమి శ్రేణులు చిన్నపాటి స్టెప్పులు వేస్తూ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే రాము.... గుడివాడలో రామరాజ్యం ప్రారంభమై ఏడాది పూర్తి..... కూటమి శ్రేణులందరికీ మొదటి ఏడాది విజయోత్సవ శుభాకాంక్షలు:ఎమ్మెల్యే రాము కూటమి ప్రభుత్వ హయంలో గడిచిన ఏడాదికాలంగా అనేక అభివృద్ధి పనులు జరిగాయని.... పూర్తిస్థాయిలో గుడివాడను అభివృద్ధి చేసే వరకు నాకు సంతృప్తి ఉండదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడలో అరాచక వాదం అంతమొంది ప్రారంభమైన రామరాజ్యానికి ఏడాది పూర్తయిందన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ మొదటి ఏడాది విజయోత్సవ వేడుకలు గుడివాడ పట్టణంలో గురువారం ఘనంగా జరిగాయి. అంబరాన్ని అంటేలా జరిగిన విజయోత్సవ సంబరాల్లో పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో నియోజకవర్గ పరిధిలోని కూటమి పార్టీల శ్రేణులు వేలాదిగా పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పలు ప్రధాన ప్రాంతాల గుండా ఎన్టీఆర్ స్టేడియం వరకు చేరుకుంది. ర్యాలీ ఆసాంతం యువత, కూటమి శ్రేణులు జై వెనిగండ్ల, జై పవన్ కళ్యాణ్,జై జై చంద్రబాబు నినాదాలతో హెూరెత్తించారు. పార్టీ పాటలకు చిన్నపాటి స్టెప్పులు వేస్తూ ర్యాలీలో సందడి చేసిన ఎమ్మెల్యే రాము కూటమి శ్రేణులను ఉత్సాహపరిచారు. స్టేడియం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము.... కూటమి నేతలతో కలిసి విజయోత్సవ భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడారు....కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా అందరికీ ఆయన శుభాకాంక్షలు చెప్పారు. కూటమి శ్రేణుల సహకారం, నియోజకవర్గ ప్రజల మద్దతుతో గుడివాడలో అరాచకా పాలన అంతం చేసి రామరాజ్యాన్ని ప్రారంభమై నేటికీ ఏడాది పూర్తయిందన్నారు. ఐదేళ్ల అరాచకాన్ని తట్టుకోని నిలబడిన శ్రేణులకు ఎమ్మెల్యే రాము అభినందనలు తెలియజేశారు. గడిచిన ఏడాదికాలంగా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ముఖ్యంగా ప్రజలకు మంచి జరుగుతుందనుకునే ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలోకి ముందుకు సాగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ ఒడి ఒడిగా అమలు అవుతున్నాయని, నేడు అమ్మ ఒడి, రేపు ఉచిత బస్సు పథకం కూడా ప్రారంభం అవుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. విజయోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు గుత్తికొండ శ్రీ రాజబాబు, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ, నందివాడ, రూరల్ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, దానేటి సన్యాసిరావు, వాసే మురళి, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి కుమార్, గుడ్లవల్లేరు చైర్మన్ పొట్లూరి రవి, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్ మోహన్ రావు, గుడివాడ జోన్స్, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి,టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, రెడ్డి షణ్ముఖ, పోలాసి ఉమయ్య, షేక్ జానీ, లోయ శివాజీ, నిమ్మగడ్డ సత్య సాయి, కడియాల గణేష్, గోవాడ శివ, పంచకర్ల మహేష్, మచిలీపట్నం పార్లమెంటు బిజెపి నాయకులు సురే గాంధీ, జనసేన జిల్లా నాయకులు సందు పవన్,కొదమల గంగాధర్, సాయన రాజేష్, పేర్ని జగన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుబ్బారావు, తెలుగు మహిళా నేతలు కొల్లి రమ్య, మాదాల సునీత, సిరిపురపు తులసీరాణి, మరిదు రోహిణి , మెటోర, జయశ్రీ, యార్లగడ్డ సుధారాణి, పొట్లూరి రమాదేవి మల్లికా బేగం, అస్మా, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని కూటమి పార్టీల శ్రేణులు, వెనిగండ్ల రాము అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# తాండూరు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

## తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
తాండూరు (జూన్13)

తాండూర్ పట్టణంలోని విలియం మూన్ చౌరస్తాలో రూ.21లక్షలాది వ్యయంతో ఆర్డీవో కార్యాలయం నుంచి రాయల్ కన్న వరకు మరియూ ఆదర్శ నగర్ పాటకుంటలో రూ.2 కోట్ల వ్యయంతో వినాయక కన్వెన్షన్ నుండి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు నూతనంగా నిర్మించే సైడ్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.వారు మాట్లాడుతు తాండూరు పట్టణ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు.





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తాండూరు అభివృద్ధికై మరిన్నీ నిధులు తెచ్చి,గతంలో ఏ నాయకుడు చేయనంత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి,ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,డిపిసిసి మాజీ సభ్యులు పట్లోళ్ల నర్సిములు, తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హబీబ్ లాల,సీనియర్ నాయకులు అబ్దుల్ రవూఫ్,మాజీ కౌన్సిలర్లునీరజాబాల్‌రెడ్డి,బాతులమమత,సోమశేఖర్, రాము,ప్రభాకర్ గౌడ్,యువనాయకులు బంటు మల్లప్ప,వేణుగోపాల్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసును నీరుగార్చి,అగ్రకుల పెత్తందారులకు వత్తాసు పలుకుతున్న అదికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీకి వినతి పత్రాలు అందజేసిన సీఐటీయూ,కేవీపీస్ పలు దళిత ప్రజా సంఘాల నాయకులు





జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 13)

కేవీపీస్,సీఐటీయూ,వ్యవసాయకార్మిక సంఘం, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం,అంబేద్కర్ సంఘం,దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపోల్‌మహిపాల్,ఉపాధ్యక్షులు.కే. శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప,కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.నవీన్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం నాయకులు కొత్తూరు చంద్రయ్య మట్లాడుతుబెల్కటూర్ గ్రామ నిందితులని అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ,దళితుల పక్షాన నిలబడి పోరాడుతున్న దళిత ప్రజాసంఘాల నాయకులపై అక్రమ కేసులు పెట్టడం చాలా సిగ్గు సేటు అని వెంటనే అక్రమ కేసులు ఎత్తి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి సొంత గ్రామం బెల్కటూరు లో దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం,దళితులు పెళ్లి చేసుకొని భరత్ నిర్వహిస్తున్నసమయంలోఅగ్రకులస్తులుఅడ్డుకోవడం చాలా దుర్మార్గమని అన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే,కుల వివక్ష అంటరానితనం,దళితులపై దాడులు జరగడం సిగ్గు చేటు అని ఇప్పటికైనా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా కలెక్టర్,జిల్లాఎస్పీకి ఆదేశాలు జారీ చేసి నిందితులు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చెసారు.

తాండూర్ మండలం,బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే నెల 18 న వివాహం చేసుకొని అదే రోజు భరత్ పెండ్లి భరత్ ఊరేగింపు సమయములో ఊరెగింపును అడ్డుకొని, దళితులపైదాడి చేసిన అగ్రకుల కులదూహంకారుల, పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సం.అవుతున్న, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళితులు వివాహ భరత్ ఊరేగింపు చేసుకొని దురదృష్టం ఉందని, దళితులకు రాజ్యాంగంకల్పించినఆర్టికల్14ప్రకారం,సమానత్వం **,17 ప్రకారం కువివక్ష నిషేద్ధాం,**

21ప్రకారం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ,జీవించే హక్కులను అగ్రకుల పెత్తందార్లు కాలరాస్తున్న ప్రభుత్వం,పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం అని అన్నారు.ఘటన జరిగి 28 రోజులు గడుస్తున్నా నేటికీ ఆ గ్రామాన్ని,జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పి ఆ గ్రామాన్ని సందర్శించక పోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.ఆ గ్రామం లో కులవివక్ష,అంటరానితనందళితులపై దాడులు, దౌర్జన్యం నిరంతరం కొనసాగుతున్న దళితులు ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదనిఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఎస్పి ఆ గ్రామాన్ని వెంటనే సందర్శించి బాధితులను పరామర్శించి దళితులకు దేవాలయ ప్రవేశం కల్పించి,నిందితులను అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా తాండూర్ డిఎస్పి తక్షణమే నిందితులని వెంటనే అరెస్ట్ చేయకపోతే కేవీపీస్,దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బుస్సా చంద్రయ్య,వెంకటయ్య, నవీన్,అశోక్,నరేష్,కేవీపీస్ సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవాలి :డీఈఓ రవీందర్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూన్ 13

మహబూబాబాద్ జిల్లా లో ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో పాఠశాల పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా విద్యార్థులను డబ్బు చప్పుళ్ల తోటి పాఠశాలకు ఆహ్వానించారు. పాఠశాలను మామిడాకు తోరణాలు పూల దండలు తోటి సుందరంగా అలంకరించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ బద్రునాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడానికి బ్రాహ్మణపల్లి పాఠశాల ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నారని, వేసవి సెలవుల్లో నెలరోజుల పాటు సమ్మర్ క్లాసెస్ నిర్వహించడం ఇక్కడ ఉపాధ్యాయుల పని విధానానికి నిదర్శనమని అన్నారు.బ్రాహ్మణపల్లి పాఠశాల బెస్ట్ ప్రాక్టీసెస్ లో మహబూబాబాద్ జిల్లా



నుండి ఎంపికై రాష్ట్రస్థాయిలో మంచి పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవడం సంతోషంగా ఉందని దీనికి కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. బ్రాహ్మణపల్లి పాఠశాలకు కొమ్ముగూడెం, లక్ష్మీపురం తండా నుండి వచ్చే విద్యార్థులకు ఎన్జీవోల సహకారంతో రవాణా సౌకర్యం ఖర్చు భరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీనితో పాటుగా పాఠశాలలో ఆట వస్తువులు నెల రోజుల్లో సమకూర్చడానికి కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసి గ్రామంలోని అందరిని పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేటట్లు చూడాలని సలహా ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఇదే స్ఫూర్తితో పని చేస్తూ భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవడానికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్యాలెండర్ డీఈవో చేతుల మీదుగా ఆవిష్కరించారు.

అనంతరంవిద్యార్థులకుపాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు అందజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఈదుల పూసపల్లి కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు పూజారి వీరయ్య పాఠశాల ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్, గొట్టిముక్కల పవన్ రాజ్, బొమ్మర కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్, కుప్పం సూర్య తేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు షరీఫ్, అఫ్రోజ్, ఎలుగు మహేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాం -

## కల్లుగీత కార్మిక శాఖరాష్ట్ర మజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ..





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,జూన్ 13:

కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడం జరిగిందని కల్లుగీత కార్మిక శాఖరాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరవెంకట నరసయ్య అన్నారు. ప్రభుత్వ ఏర్పడిన తర్వాత సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా ఒంటిమిట్ట మెయిన్ బజార్ వీధిలో సాయిబాబా గుడి దగ్గరఏర్పాటుచేసిన విజయోత్సవ కార్యక్రమంలో గురువారం భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరు కావడం జరిగింది. సందర్భంగా టపాసులు పేల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి కొమరా వెంకట నరసయ్య మాట్లాడుతూ ఇప్పటికే తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్ పథకాన్ని, మూడు సిలిండర్ ఇచ్చే దీపం పథకాన్ని, తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని, 87 లక్షల మంది తల్లులకు వారి పిల్లలకు లబ్ధి కూర్చే విధంగా సుమారు 8 743 కోట్ల రూపాయలను తల్లుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని దేశ చరిత్రలో ఈ రాష్ట్రంలోని ఇంత పెద్ద ఎత్తున తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని ఆ ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు. ఇకపోతే ఆగస్టు 15 తారీకు నుంచి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తారీఖున అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ?7,000 తొలి విడత సహాయ మొత్తంగా ముఖ్యమంత్రి రైతుల ఖాతాల్లో జమ చేయ నున్నారని అన్నారు. అలాగే భార్యాభర్తలు చనిపోతే చనిపోయిన వారి పెన్షన్ మొత్తాన్ని బ్రతికున్న వారికి అందించే విధంగా ముఖ్యమంత్రివర్యులు ఒక ప్రత్యేక జీవో ద్వారా ఈ రాష్ట్రంలో 74 వేల కొత్తగా పెన్షన్లను రెండున్నారని అన్నారు. మొత్తంగా 65 లక్షల మందికి 4000 రూపాయలు చొప్పున పెన్షన్ అందిస్తున్నాంఏకైక ప్రభుత్వం భారతదేశం వ్యాప్తంగా ఒక్కతెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే అందిస్తోందని ఆయన అన్నారు. పోలవరం అమరావతి మీ రెండిటినిపూర్తిచేసిభారతదేశ వ్యాప్తంగా తెలుగుదేశం ప్రభుత్వం మరియు కూటమి యొక్క విశిష్టతను చంద్రబాబు నాయుడు చాటి చెప్పనున్నారని వెంకట నరసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, పామూరు సుబ్రమణ్యం, రాజంపేట పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి మోదుగుల నర్సింహులు, రాచగూడపల్లి ఎంపిటిసి ప్రతినిధి నల్గొండ సుబ్బారెడ్డి, ఒంటిమిట్ట మాజీ ఎంపీటీసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి ఓబినేని సుబ్బమ్మ, అసెంబ్లీ తెలుగు యువత అధ్యక్షులు మునగపాటి వెంకటరమణ రే వీళ్ళ బాలమున్నయ్య గంగ పేరు కృష్ణారెడ్డి మంటపం పల్లి ఎంపిటిసి భాష, మాజీ సర్పంచ్ నారాయణ మలకాటి పల్లె శ్రీనివాస్ రెడ్డి , సంజీవరెడ్డి కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు ఖాదర్ బాషా అజ్మతుల్లా సత్తార్ బిసి నాయకులు వెంకటేష్ మధు మఠం రాజు మాధవరం సోమ నారాయణ, అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేక్ కటింగ్ మరియు విద్యార్థులకు పలకలు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు





జనసముద్రంన్యూస్, జూన్ 13, మాచర్ల:

మాచర్ల ఎమ్మెల్యే గా జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రమాణ స్వీకారం చేసి ఏడాది అయిన సందర్భంగా పటణం లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కటింగ్ చేసి స్కూల్ పిల్లలకు పలకలు అందజేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన కూటమి పార్టీ విజయోత్సవ సంబరాలు..!





జనసముద్రంన్యూస్, జూన్ 13, వెల్దుర్తి :

ఏపీప్రభుత్వంఏడాదిపాలనలో మాచర్ల నియోజకవర్గంలో సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ విజయోత్సవ సంబరాలను పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని వెల్దుర్తి మండల కూటమి నేతలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులు మీదుగా భారీ కేక్ కట్ చేయించి.., పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ వరకు సాగిన ర్యాలీ అనంతరం అక్కడే మహిళల సమక్షంలో ఎమ్మెల్యే చేతుల మీదిగా భారీ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు.

అనంతరంవిజయోత్సవాలను గుర్తుచేసుకుంటూ కూటమి పెద్దలకు,కార్యకర్తలకుఅభినందనలుతెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారంపూడి లో ఘనంగా జరిగిన కూటమి ప్రభుత్వ విజయోత్సవ ర్యాలీ




జనసముద్రంన్యూస్, జూన్ 13, కారంపూడి

కూటమి (టీడీపీ,జనసేన, బీజేపీ) ప్రభుత్వం ఏర్పాటై 12.6.2025 గురువారం నాటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడి పట్టణంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీ కార్యక్రమంలో టీడీపీ,జనసేన, బీజేపీకి చెందిన కారంపూడి కూటమి నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ దెందుకూరు హెచ్డబ్ల్యు నందు పాఠ్య పుస్తకాలు పంపిణీ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 13:

వేసవి సెలవులు అనంతరం 2025-26 విద్యా సంవత్సరం నూతన ఉత్తేజంతో ప్రారంభమైనది లిఎంపీపీఎస్‌హెచ్‌డబ్ల్యు దెందుకూరు ప్రధానోపాధ్యాయులు డిశ్యామలరావు

తొలిరోజు విద్యార్థులకు స్వాగతం పలుకుతూ చక్కని క్రమశిక్షణ, అకుంఠిత దీక్షతో పాఠశాలకు హాజరై తెలంగాణప్రభుత్వంవారుకల్పించే ఉచిత పాఠ్యపుస్తకాలు, వ్రాత పుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, స్కాలర్షిప్స్ ఉపయోగించుకొని విద్యను అభ్యసించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్. పగిడిపల్లి శాంతకుమారి ఉపాధ్యాయులు. జి సునీత బి నాగరాజు షేక్ మహమూద్ అంగన్వాడి టీచర్



పగిడిపల్లి సావిత్రి అంగన్వాడి ఆయా జ్యోతి పాఠశాల స్కావింజర్ ప్రమీల ఆశ కార్యకర్త పి దేవమణి మిడ్ డేమీల్స్ వర్కర్ తలారినాగేంద్రమ్మ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీనిధి పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన 2025-26 విద్యా సంవత్సరం




జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 13.

ఖమ్మం జిల్లా మధిర మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో గల శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ నందు గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025-26 విద్యా సంవత్సర ప్రారంభోత్సవ కార్యక్రమం పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అంజన బాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో సరస్వతీ దేవి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం ఆంజనబాబు గారు మాట్లాడుతూ...

ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు వినయ, విధేయతలతో చక్కగా చదువుకొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నతికి చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చందు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా దినోత్సవం పాల్గొన్న

## ఆయుష్ వైద్య ఉద్యోగ అధ్యక్షుడు : కందులు రాంబాబు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర, జూన్ 13:

11వ ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మధిర వారు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఈరోజు మధిర మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు యోగ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో అనేక మంది ప్రజలు పాల్గొని యోగ ఒక్క విశిష్టత దాని యొక్క ప్రాధాన్యత తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ వెంకట్ లాల్ ఆయుష్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు కందుల రాంబాబు ఎస్డి అన్వర్




యోగ ఇన్స్పెక్టర్ గణేష్ బాబు తదితరులు పాల్గొని విజయవంతం చేయుట జరిగినది

## తాండూరు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

## తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి**
**తాండూరు (జూన్13)**

తాండూర్ పట్టణంలోని విలియం మూన్ చౌరస్తాలో రూ.21లక్షలాది వ్యయంతో ఆర్డీవో కార్యాలయం నుంచి రాయల్ కన్న వరకు మరియూ ఆదర్శ నగర్ పాటకుంటలో రూ.2 కోట్ల వ్యయంతో వినాయక కన్వెన్షన్ నుండి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు నూతనంగా నిర్మించే సైడ్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.వారు మాట్లాడుతు తాండూరు పట్టణ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తాండూరు అభివృద్ధికై మరిన్నీ నిధులు తెచ్చి,గతంలో ఏ నాయకుడు చేయనంత అభివృద్ధి చేసి చూపిస్తానని





అన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి,ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,డిపిసిసి మాజీ సభ్యులు పట్లోళ్ల నర్సిములు, తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హబీబ్ లాల,సీనియర్ నాయకులు అబ్దుల్ రవూఫ్,మాజీ కౌన్సిలర్లునీరజాబాల్‌రెడ్డి,బాతులమమత,సోమశేఖర్, రాము,ప్రభాకర్ గౌడ్,యువనాయకులు బంటు మల్లప్ప,వేణుగోపాల్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసును నీరుగార్చి,అగ్రకుల పెత్తందారులకు వత్తాసు పలుకుతున్న అదికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీకి వినతి పత్రాలు అందజేసిన సీఐటీయూ,కేవీపీస్ పలు దళిత ప్రజా సంఘాల నాయకులు





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 13)**

కేవీపీస్,సీఐటీయూ,వ్యవసాయకార్మిక సంఘం, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం,అంబేద్కర్ సంఘం,దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపోల్‌మహిపాల్,ఉపాధ్యక్షులు.కే. శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప,కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.నవీన్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం నాయకులు కొత్తూరు చంద్రయ్య మట్లాడుతుబెల్కటూర్ గ్రామ నిందితులని అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ,దళితుల పక్షాన నిలబడి పోరాడుతున్న దళిత ప్రజాసంఘాల నాయకులపై అక్రమ కేసులు పెట్టడం చాలా సిగ్గు సేటు అని వెంటనే అక్రమ కేసులు ఎత్తి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి సొంత గ్రామం బెల్కటూరు లో దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం,దళితులు పెళ్లి చేసుకొని భరత్ నిర్వహిస్తున్నసమయంలోఅగ్రకులస్తులుఅడ్డుకోవడం చాలా దుర్మార్గమని అన్నారు.
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే,కుల వివక్ష అంటరానితనం,దళితులపై దాడులు జరగడం సిగ్గు చేటు అని ఇప్పటికైనా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా కలెక్టర్,జిల్లాఎస్పీకి ఆదేశాలు జారీ చేసి నిందితులు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చెసారు.
తాండూర్ మండలం,బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే నెల 18 న వివాహం చేసుకొని అదే రోజు భరత్ పెండ్లి భరత్ ఊరేగింపు సమయములో ఊరెగింపును అడ్డుకొని, దళితులపైదాడి చేసిన అగ్రకుల కులదూహంకారుల, పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సం.అవుతున్న, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళితులు వివాహ భరత్ ఊరేగింపు చేసుకొని దురదృష్టం ఉందని, దళితులకు రాజ్యాంగంకల్పించినఆర్టికల్14ప్రకారం,సమానత్వం **,17 ప్రకారం కువివక్ష నిషేధ్ధాం,**
21ప్రకారం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ,జీవించే హక్కులను అగ్రకుల పెత్తందార్లు కాలరాస్తున్న ప్రభుత్వం,పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం అని అన్నారు.ఘటన జరిగి 28 రోజులు గడుస్తున్నా నేటికీ ఆ గ్రామాన్ని,జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పి ఆ గ్రామాన్ని సందర్శించక పోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.ఆ గ్రామం లో కులవివక్ష,అంటరానితనందళితులపై దాడులు, దౌర్జన్యం నిరంతరం కొనసాగుతున్న దళితులు ఎన్నిసార్లు సంబందిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదనిఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఎస్పి ఆ గ్రామాన్ని వెంటనే సందర్శించి బాధితులను పరామర్శించి దళితులకు దేవాలయ ప్రవేశం కల్పించి,నిందితులను అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా తాండూర్ డిఎస్పి తక్షణమే నిందితులని వెంటనే అరెస్ట్ చేయకపోతే కేవీపీస్,దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బుస్సా చంద్రయ్య,వెంకటయ్య, నవీన్,అశోక్,నరేష్,కేవీపీస్ సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవాలి :డీఈఓ రవీందర్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్ 13**

మహబూబాబాద్ జిల్లా లో ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో పాఠశాల పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా విద్యార్థులను డబ్బు చప్పుళ్ల తోటి పాఠశాలకు ఆహ్వానించారు. పాఠశాలను మామిడాకు తోరణాలు పూల దండలు తోటి సుందరంగా అలంకరించారు.
ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ బద్రునాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడానికి బ్రాహ్మణపల్లి పాఠశాల ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నారని, వేసవి సెలవుల్లో నెలరోజుల పాటు సమ్మర్ క్లాసెస్ నిర్వహించడం ఇక్కడ ఉపాధ్యాయుల పని విధానానికి నిదర్శనమని అన్నారు.బ్రాహ్మణపల్లి పాఠశాల బెస్ట్ ప్రాక్టీసెస్ లో మహబూబాబాద్ జిల్లా



నుండి ఎంపికై రాష్ట్రస్థాయిలో మంచి పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవడం సంతోషంగా ఉందని దీనికి కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. బ్రాహ్మణపల్లి పాఠశాలకు కొమ్ముగూడెం, లక్ష్మీపురం తండా నుండి వచ్చే విద్యార్థులకు ఎన్జీవోల సహకారంతో రవాణా సౌకర్యం ఖర్చు భరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీనితో పాటుగా పాఠశాలలో ఆట వస్తువులు నెల రోజుల్లో సమకూర్చడానికి కృషి చేస్తామని తెలిపారు.
పాఠశాల అభివృద్ధి కొరకు ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసి గ్రామంలోని అందరిని పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేటట్లు చూడాలని సలహా ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఇదే స్ఫూర్తితో పని చేస్తూ భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవడానికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్యాలెండర్ డీఈవో చేతుల మీదుగా ఆవిష్కరించారు.
అనంతరంవిద్యార్థులకుపాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు అందజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఈదుల పూసపల్లి కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు పూజారి వీరయ్య పాఠశాల ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్, గొట్టిముక్కల పవన్ రాజ్, బొమ్మర కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్, కుప్పం సూర్య తేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు షరీఫ్, అఫ్రోజ్, ఎలుగు మహేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాం -

## కల్లుగీత కార్మిక శాఖరాష్ట్ర మజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ..





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,జూన్ 13:**

కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడం జరిగిందని కల్లుగీత కార్మిక శాఖరాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరవెంకట నరసయ్య అన్నారు. ప్రభుత్వ ఏర్పడిన తర్వాత సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా ఒంటిమిట్ట మెయిన్ బజార్ వీధిలో సాయిబాబా గుడి దగ్గరఏర్పాటుచేసిన విజయోత్సవ కార్యక్రమంలో గురువారం భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరు కావడం జరిగింది. సందర్భంగా టపాసులు పేల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి కొమరా వెంకట నరసయ్య మాట్లాడుతూ ఇప్పటికే తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్ పథకాన్ని, మూడు సిలిండర్ ఇచ్చే దీపం పథకాన్ని, తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని, 87 లక్షల మంది తల్లులకు వారి పిల్లలకు లబ్ది కూర్చే విధంగా సుమారు 8 743 కోట్ల రూపాయలను తల్లుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని దేశ చరిత్రలో ఈ రాష్ట్రంలోని ఇంత పెద్ద ఎత్తున తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని ఆ ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు. ఇకపోతే ఆగస్టు 15 తారీకు నుంచి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తారీఖున అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ?7,000 తొలి విడత సహాయ మొత్తంగా ముఖ్యమంత్రి రైతుల ఖాతాల్లో జమ చేయ నున్నారని అన్నారు. అలాగే భార్యాభర్తలు చనిపోతే చనిపోయిన వారి పెన్షన్ మొత్తాన్ని బ్రతికున్న వారికి అందించే విధంగా ముఖ్యమంత్రివర్యులు ఒక ప్రత్యేక జీవో ద్వారా ఈ రాష్ట్రంలో 74 వేల కొత్తగా పెన్షన్లను రెండున్నారని అన్నారు. మొత్తంగా 65 లక్షల మందికి 4000 రూపాయలు చొప్పున పెన్షన్ అందిస్తున్నాంఏకైక ప్రభుత్వం భారతదేశం వ్యాప్తంగా ఒక్కతెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే అందిస్తోందని ఆయన అన్నారు. పోలవరం అమరావతి మీ రెండిటినిపూర్తిచేసిభారతదేశ వ్యాప్తంగా తెలుగుదేశం ప్రభుత్వం మరియు కూటమి యొక్క విశిష్టతను చంద్రబాబు నాయుడు చాటి చెప్పనున్నారని వెంకట నరసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, పామూరు సుబ్రమణ్యం, రాజంపేట పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి మోదుగుల నర్సింహులు, రాచగూడపల్లి ఎంపిటిసి ప్రతినిధి నల్గొండ సుబ్బారెడ్డి, ఒంటిమిట్ట మాజీ ఎంపీటీసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి ఓబినేని సుబ్బమ్మ, అసెంబ్లీ తెలుగు యువత అధ్యక్షులు మునగపాటి వెంకటరమణ రే వీళ్ళ బాలమున్నయ్య గంగ పేరు కృష్ణారెడ్డి మంటపం పల్లి ఎంపిటిసి భాష, మాజీ సర్పంచ్ నారాయణ మలకాటి పల్లె శ్రీనివాస్ రెడ్డి , సంజీవరెడ్డి కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు ఖాదర్ బాషా అజ్మతుల్లా సత్తార్ బిసి నాయకులు వెంకటేష్ మధు మఠం రాజు మాధవరం సోమ నారాయణ, అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేక్ కటింగ్ మరియు విద్యార్థులకు పలకలు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు





**జనసముద్రంన్యూస్, జూన్ 13, మాచర్ల:**

మాచర్ల ఎమ్మెల్యే గా జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రమాణ స్వీకారం చేసి ఏడాది అయిన సందర్భంగా పటణం లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కటింగ్ చేసి స్కూల్ పిల్లలకు పలకలు అందజేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంబరాన్ని తాకిన కూటమి పార్టీ విజయోత్సవ సంబరాలు..!





**జనసముద్రంన్యూస్, జూన్ 13, వెల్దుర్తి :**

ఏపీప్రభుత్వంఏడాదిపాలనలో మాచర్ల నియోజకవర్గంలో సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ విజయోత్సవ సంబరాలను పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని వెల్దుర్తి మండల కూటమి నేతలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులు మీదుగా భారీ కేక్ కట్ చేయించి.., పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ వరకు సాగిన ర్యాలీ అనంతరం అక్కడే మహిళల సమక్షంలో ఎమ్మెల్యే చేతుల మీదిగా భారీ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు.
అనంతరంవిజయోత్సవాలను గుర్తుచేసుకుంటూ కూటమి పెద్దలకు,కార్యకర్తలకుఅభినందనలుతెలియజేశారు.
ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారంపూడి లో ఘనంగా జరిగిన కూటమి ప్రభుత్వ విజయోత్సవ ర్యాలీ




**జనసముద్రంన్యూస్, జూన్ 13, కారంపూడి**

కూటమి (టీడీపీ,జనసేన, బీజేపీ) ప్రభుత్వం ఏర్పాటై 12.6.2025 గురువారం నాటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడి పట్టణంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.
ఈ ర్యాలీ కార్యక్రమంలో టీడీపీ,జనసేన, బీజేపీకి చెందిన కారంపూడి కూటమి నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ దెందుకూరు హెచ్డబ్ల్యు నందు పాఠ్య పుస్తకాలు పంపిణీ

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 13:**

వేసవి సెలవులు అనంతరం 2025-26 విద్యా సంవత్సరం నూతన ఉత్తేజంతో ప్రారంభమైనది లిఎంపీపీఎస్‌హెచ్‌డబ్ల్యు దెందుకూరు ప్రధానోపాధ్యాయులు డిశ్యామలరావు
తొలిరోజు విద్యార్థులకు స్వాగతం పలుకుతూ చక్కని క్రమశిక్షణ, అకుంఠిత దీక్షతో పాఠశాలకు హాజరై తెలంగాణప్రభుత్వంవారుకల్పించే ఉచిత పాఠ్యపుస్తకాలు, వ్రాత పుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, స్కాలర్షిప్స్ ఉపయోగించుకొని విద్యను అభ్యసించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్. పగిడిపల్లి శాంతకుమారి ఉపాధ్యాయులు. జి సునీత బి నాగరాజు షేక్ మహమూద్ అంగన్వాడి టీచర్



పగిడిపల్లి సావిత్రి అంగన్వాడి ఆయా జ్యోతి పాఠశాల స్కావింజర్ ప్రమిల ఆశ కార్యకర్త పి దేవమణి మిడ్ డేమీల్స్ వర్కర్ తలారినాగేంద్రమ్మ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీనిధి పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన 2025-26 విద్యా సంవత్సరం




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 13.**

ఖమ్మం జిల్లా మధిర మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో గల శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ నందు గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025-26 విద్యా సంవత్సర ప్రారంభోత్సవ కార్యక్రమం పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అంజన బాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.
ముందుగా పాఠశాల ప్రాంగణంలో సరస్వతీ దేవి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.
అనంతరం ఆంజనబాబు గారు మాట్లాడుతూ...
ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు వినయ, విధేయతలతో చక్కగా చదువుకొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నతికి చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చందు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం పాల్గొన్న

## ఆయుష్ వైద్య ఉద్యోగ అధ్యక్షుడు : కందులు రాంబాబు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర, జూన్ 13:**

11వ ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మధిర వారు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఈరోజు మధిర మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు యోగ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో అనేక మంది ప్రజలు పాల్గొని యోగ ఒక్క విశిష్టత దాని యొక్క ప్రాధాన్యత తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ వెంకట్ లాల్ ఆయుష్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు కందుల రాంబాబు ఎస్డి ఆన్సర్




యోగ ఇన్స్పెక్టర్ గణేష్ బాబు తదితరులు పాల్గొని విజయవంతం చేయుట జరిగినది

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు ప్రధాన ఉపాధ్యాయుడు





( జనసముద్రం న్యూస్ ,జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యూసుఫ్ నగర్ లో పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.

పాఠశాలప్రారంభంఆహ్లాదకరవాతావరణంలో జరిగింది, పిటిఎం . పేరెంట్స్ టీచర్స్ మీటింగ్. ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలకు ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలు ఇవ్వడంజరిగిందనివాటిని వినియోగించుకొని చదువులో రాణించాలని కోరారు.

కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, ఐకెపి ఎపిఎం శంకర్, పంచాయతీ సెక్రటరీ పృథ్వి, ఐకెపి వివో లు లు, వివో ఏ లు పాఠశాల ఉపాధ్యాయులు చాంద్ ఖాన్, జనార్ధన్, వెంకటరత్నం, భాస్కర్, రాజగోపాల్, నగేష్ మరియు రజని లు పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల విద్యాధికారి కోరుట్ల.

## పాఠశాల రీ ఓపెనింగ్ రోజే విద్యార్థులకు బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ





జనసముద్రం న్యూస్ జూన్ 13.గంగారం మండలం:

మర్రి గూడెం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వేసవి సెలవుల అనంతరం నేడు జూన్12నరాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పున:ప్రారంభం అయిన సందర్భంగా మర్రిగూడెం పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలను సర్వాంగ సుందరంగా మామిడి ఆకుల తోరణాలు.రంగురంగులబెలూన్లుతోఅలంకరణ చేశారు. పాఠశాల రీ ఓపెనింగ్ రోజే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు.యూనిఫామ్స్.స్వీట్స్.పంపిణీ చేసి విద్యార్థులు వారి తల్లి దండ్రులకు నూతన ఉత్సాహాన్ని అందించారు. గ్రామస్తులు.పిల్లలు తమ పాఠశాల పండగ వాతారణం లో ప్రారంభం కావడంతో చాలా సంతోషంగా ఉందన్నారు.

ఈకార్యక్రమంలో పాఠశాల ప్రాధనోపాధ్యాయులు బానోత్ శ్రీనివాస్.స్కూల్ చైర్మన్ సువర్ణ పాక నర్సయ్య. ఉపాధ్యాయురాలు సోలెం సింధు.పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ తాజా మాజీ సర్పంచ్



(జనసముద్రం న్యూస్,మల్లాపూర్ మండలం రిపోర్టర్)

మల్లాపూర్ మండల్ గ్రామము హుస్సేన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం అడ్మిషన్ తో పాటు పుస్తకాలు పంపిణీ చేశారు ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి. ఉపాధ్యాయులు. హుస్సేన్ నగర్ తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ హైదర్. విద్యార్థులు పేరెంట్స్ పాల్గొన్నారు.

## పాఠశాలలు పునః ప్రారంభం విద్యార్థుల్లో సంతోషం





**- పాఠశాల రీ ఓపెనింగ్ రోజే విద్యార్థులకు బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ.**
**- విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి .**
**- గ్రామ పంచాయతీ సెక్రెటరీ అఖిల.**

జనసముద్రం న్యూస్ జూన్13 ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి సెలవుల అనంతరం నేడు జూన్ 12 న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పున:ప్రారంభం అయిన సందర్భంగా దండేపల్లి గ్రామం పాఠశాలలోపండుగవాతావరణంనెలకొందిఉపాధ్యాయు లు విద్యార్థుల కు పాఠశాల రీ ఓపెనింగ్ రోజే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్స్,స్వీట్స్,పంపిణీ చేసారు,విద్యార్థులు వారి తల్లి దండ్రులకు నూతన ఉత్సాహాన్ని అందించారు గ్రామస్తులుపిల్లలు తమ పాఠశాల పండగ వాతారణంగా ప్రారంభం కావడంతో చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ అఖిల పాఠశాల ప్రాధనోపాధ్యాయులు కే రమేష్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి తండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

జనసముద్రం న్యూస్,జూన్ 13:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు

దేవరకొండ మండలంలోని సూర్యాతండా గ్రామంలో తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మఇండ్ల నిర్మాణ పనులకుశంకుస్థాపనచేయడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు

రాష్ట్రంలోని ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వానికి లబ్దిదారులదీవెనలుమరింతప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి అని అన్నారు

మనసుంటే మార్గంఉంటుంది,పేదవాడికి ఏది ముందు అవసరమో అది ఇస్తున్నాంపేదవాడి కళ్లలో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురు అయినా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం అని అన్నారుఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని అన్నారులబ్ధిదారులు ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వ ఇండ్ల పథకం ముందుకు సాగుతోందని పేర్కొన్నారుప్రజల ఆకాంక్షలకి అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతోందని ఆయన అన్నారురాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఒక సైనికునిగా పని చేయాలని పిలుపునిచ్చారు

## దేవరకొండ. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

జసముద్రం న్యూస్, జూన్13:

గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో గుండెల నిండా ధైర్యాన్ని ఇస్తున్న పాలన.ప్రజా పాలనలో పథకాల పండుగ .. ప్రతిరోజూ పండగ.

ప్రజల నమ్మకానికి న్యాయం చేయగలిగే నాయకత్వమే మా ప్రజా పాలన యొక్క పునాది. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే శ్రీ లినేనావత్ బాలు నాయక్ దేవరకొండలి పట్టణంలోని 10వ వార్డులోని అయ్యప్ప నగర్ కాలనిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ



ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవరుసగా జరుగుతున్న శంకుస్థాపనలతోప్రజల్లోవిశ్వాసంబలపడుతోందనిప్రతిఒక్కరికిఅభివృద్ధి ఫలాలు అందేలా పనిచేస్తున్నామని వెల్లడించారుఇందిరమ్మ ఇండ్లతో పేదలకు చిరకాల స్వప్నం నెరవేర్చడం నా బాధ్యత అని పేర్కొన్నారు ఇది దేవరకొండ నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకునే తరుణమని వారి ఆశల్ని వమ్ముచేయకుండా దేవరకొండ నియోజక వర్గంలో 20,000మంది పేదలకు ఇండ్లు అందించాల్సిన బాధ్యత నా భుజాలపై ఉందని అన్నారు

వచ్చే 5 ఏళ్లలో ప్రతి అర్హుడికి ఇల్లు ఇవ్వాలన్నది నా ముఖ్య సంకల్పం అని ఎమ్మెల్యే అన్నారు ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చెర్మన్ అలంపల్లి నర్సింహా మాజీ వైస్ చెర్మన్ రాహత్ అలీ మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ప్రభుత్వం విజయవంతంగా వసంతం పూర్తి చేసుకుంది

**- లక్కిరెడ్డిపల్లి మండల నాయకుడు యనమల మదన్ మోహన్**
**- జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు తోపి రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి**

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 13

ప్రజా ప్రభుత్వం విజయవంతంగా ఒక వసంతాన్ని పూర్తి చేసుకుందని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చి హామీలనునెరవేర్చినఘనత కూటమి ప్రభుత్వాన్నిదని లక్కిరెడ్డిపల్లి మండలం ఇంచార్జ్ యనుమల మదన్ మోహన్ మరియు అన్నమయ్య జిల్లా తెలుగు

యువత అధ్యక్షులు తోపురెడ్డి నవీన్ కుమార్ రెడ్డి లు పేర్కొన్నారు గురువారం లక్కిరెడ్డిపల్లి టిడిపి పార్టీ కార్యాలయంలోకేక్‌కట్‌చేసిసంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ 6 నేడు తల్లికి వందన పథకం తల్లులు ఖాతాల్లో జమ చేశారన్నారు అలాగే రాష్ట్రంలో 67 లక్షల తల్లుల ఖాతాలలో 27 45 వేల కోట్ల రూపాయలు జమ చేశారన్నారు గత ప్రభుత్వంలో అమ్మబడి అనే పథకం కేవలము మూడేళ్ల పాటు 13 వేల రూపాయలు రెండే పాటు ఇచ్చి చేతులు దులుపుకున్నారని వారి విమర్శించారు



తెలుగు సం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిలోపే ఇచ్చిన హామీలలో అన్ని నెరవేర్చారని వారు అన్నారు ప్రభుత్వ పథకాలు ఇంటికి తీసుకెళ్తామని వారు అన్నారు. విద్యాభివృద్ధికి మద్దతుగా ప్రభుత్వ పాఠశాల చదువుకున్నటువంటి విద్యార్థులకు స్కూల్ కిట్లు పుస్తకాలు,పెన్నులు, బ్యాగులు, వాటర్ బాటిల్, స్కూల్ యూనిఫామ్ విద్యా సంవత్సరం మొదలైనప్పుడు విద్యార్థులకుఅందజేయడంజరిగిందనితెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబుకు ప్రజల తరఫున ధన్యవాదాలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అసెంబ్లీ సెఫీ నాయక్, ముదిరాజ్ కమిటీ సభ్యులు మండ్ల రామాంజనేయులు, మూగి వెంకటరమణ, ముక్తార్ హమద్, మల్లి, షేక్ అహ్మద్,కావలి ఆంజనేయులు, యోగఆంజనేయులు రెడ్డి , పకీరయ్య, ఓబులేసు, శ్రీను, పెండం రామాంజనేయులు, రెడ్డెయ్య, సునీల్,నాగమల్లయ్య,బిజెపి కృష్ణ,బాబు, మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు , ప్రజలు పాల్గొన్నారు.

## రాయచోటి పట్టణంలో మెప్మా కార్యాలయాన్ని ప్రారంభించిన డిఆర్ఓ మధుసూదన్ రావు

రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 13:

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో గురువారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా ప్రాజెక్ట్) డైరెక్టర్ వారి కార్యాలయాన్ని డిఆర్ఓ మధుసూదన్ రావు ప్రారంభించారు.

మన రాష్ట్రంలో నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం అయినందున రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన వేడుకలను పురస్కరించుకొని వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో భాగంగా కొత్తగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన మహిళ స్వశక్తి భవనం యందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ప్రాజెక్ట్



డైరెక్టర్ వారి కార్యాలయాన్ని గురువారం ఉదయం 11:30 గంటలకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ఓ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంతవరకు మెప్మా ప్రాజెక్టు ఆఫీసు వైయస్సార్ కడప జిల్లా నుండి పరిపాలన సాగుతుండేదన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి మెప్మా కార్యక్రమాలనుకూడాఈ జిల్లా నుండి జరుగుతాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వాసుబాబు మాట్లాడుతూ... మెప్మా ఆఫీసు ఇక్కడకు రావడం వలన పట్టణంలోని పేదలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందించే అవకాశం ఏర్పడిందని, ఈ మేరకు మహిళలకు లబ్ధి చేకూరే విధంగా కార్యక్రమాలు అమలు చేయాలని మెప్మా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమములో రాయచోటి, మదనపల్లె, రాజంపేట మెప్మా సిబ్బంది మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్యం స్వామి వారికి వీడ్కోలు తెలిపిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులు

కాకినాడ, జనసముద్రం న్యూస్ జూన్ 13 :

ఆంధ్రప్రదేశ్ విజయనగరం జోన్ వెస్ట్ గోదావరి రీజియన్ కాకినాడ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ గ్రేడ్ వన్ ప్రభుత్వ ఉద్యోగులుగా కేడర్ స్టంత్ కొనసాగుతూ ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సిఫారసు మేరకు ఆంధ్రప్రదేశ్ కడప జోన్ అన్నమయ్య రీజియన్ రాజంపేట పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ బదిలీ అయినందున పలువురు ప్రభుత్వ ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి. ఇ. ఏ రాష్ట్ర అధ్యక్షులు మరియు జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు మరియు జీవనజ్యోతి ఆనంద నిలయం



శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అంతర్జాతీయ అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్యం స్వామి వారిని ఉద్యోగ బదిలీ వీడ్కోలు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు దుశ్శాలువాతో సన్మానించి వీడ్కోలు తెలిపారు వీడ్కోలు తెలిపిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు 13 -6 -25 తేదీన ఉదయం 10 గంటలకు పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ మరియు డిపో మేనేజర్ రమణయ్య వారిని కలిసి రిపోర్ట్ చేసి జాయినింగ్ రిపోర్ట్ అందుకుంటున్నట్లు ప్రత్యేకంగా పత్రికా రంగానికి తెలిపారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేసిన గుమ్మనూరు ఈశ్వర్

జనసముద్రం న్యూస్ జూన్ 13 ( పామిడి)

పామిడి పట్టణం ఏపీ మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్బంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ

మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల భవిష్యత్ తీర్చి దిద్దే కార్యక్రమం లో భాగంగా ఈరోజు జూన్ 12 పాఠశాల పునః ప్రారంభం రోజున విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ యూనిఫామ్, షూస్ అందించడం జరిగింది అని ఈరోజు మనకు పండగ రోజు ఎందుకంటే ఇదే రోజున మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మన ఎమ్మెల్యే



గుమ్మనూరు జయరాం ప్రమాణస్వీకారం చేసిన రోజు, అదే విదంగా సూపర్ సిక్స్ లో భాగంగా ఈరోజు తల్లికి వందనం పథకం కూడా అమలు చేయడం జరిగింది అని తెలిపారు,పోయిన ప్రభుత్వంలో ఇంట్లో ఒకరికి మాత్రమే అమ్మఒడి అని 13000ఇచ్చేవారు ఇప్పుడు మన ముఖ్యమంత్రి గారు ఇంట్లోఎంతమందిచదివే పిల్లలు ఉంటే అంతమందికి 15000ఇస్తున్నారు

అని తెలిపారు, కాబట్టి విద్యార్థులు అందరు కష్టపడి చదివి మీ అమ్మ నాన్న లకు, అధ్యాపకులకు మంచి పేరుతీసుకుని రావాలని విద్యార్థులకు సూచించారు.. అనంతరం మోడల్ స్కూల్ నందు నూతన క్రికెట్ ప్రాక్టీస్ నెట్ ను టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ మరియు మండలం కూటమినాయకులుమరియుకార్యకర్తలు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# నిధులు మంజూరైన జాప్యం ఎందుకు.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 13**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫతేనగర్ డివిజన్లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై గురువారం నాడు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ .. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ముందుగా భరత్ నగర్ నాళా పనులు పరిశీలించి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్భంగా నాలా పనుల్లో జాప్యం లేకుండా ఇక్కడ కాలనీవాసులు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉన్న స్థలంలోనే నాలా విస్తరణ పనులు చేపట్టాలని అవసరమైతే కుడి పక్కన ఉన్న స్థలాన్ని సేకరించి పనులు చేపట్టాలి కానీ ప్రజల్ని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు గట్టి సూచన చేశారు.. పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు... అనంతరం ఫతేనగర్ లోని ప్రధాన సమస్య అయిన ఫ్లై ఓవర్ వద్ద పాదయాత్ర నిర్వహిస్తూ స్థానికంగా ఉన్న ప్రజలను సమస్యలు అడుగుతూ ముందుకు సాగారు.. అలాగే నిరుపేదలు ఎక్కువగా ఉండటం కారణంగా వారికి టీ.డి.ఆర్ కాకుండా మార్కెట్ వ్యాల్యూకు అధికంగా నష్టపరిహారం అందించాలని కోరారు.. ఆనాడు బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఈ విధంగానే చేసామని గుర్తు చేశారు...అనంతరం ఫతేనగర్ వార్డ్



ఆఫీసు నందు అన్ని విభాగాల అధికారులు అసోసియేషన్ సభ్యులతో ఏర్పరచిన సమావేశంలో పాల్గొని వినతులు స్వీకరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు మంజూరైన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య ధోరణి తో ఫతేనగర్ ఫ్లైఓవర్ పనులు ముందుకు సాగడం లేదని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు.. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాలనగర్ ఫ్లైఓవర్ ను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని.. అలాగే ముస్లిం, హిందూ స్మశానవాటికలు పనులు పెండింగ్లో ఉన్నవి పూర్తి చేయాలని.. ఎక్కడెక్కడ నాళాలు, రోడ్లు మరమ్మత్తులు ఉన్నాయో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు... ఈ సందర్భంగా ఫతేనగర్ లో నిర్మించిన ఎస్ టి పి ప్లాంట్ ద్వారా నాళాలో మురికి నీరు పారకుండా మూసీ నదిలోకి మంచినీరు పోతుందని.. ఎస్టిపి ప్లాంట్లు కూకట్పల్లి నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపు మూడు పూర్తి కావచ్చాయని ..ఆనాడు అప్పటి మంత్రిగా ఉన్న కేటీఆర్ చొరవతో ఈ పనులు పూర్తి చేసుకోగలిగామని.. ఇలా ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు సాగేవారని.. నేడు నిధులు మంజూరైన అభివృద్ధికి ఆమడ దూరంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని.. ఫతేనగర్ ఫ్లైఓవర్ పనులు జాప్యం చేస్తే ప్రజలకండగా నిలబడడానికి ధర్నా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, అన్ని విభాగాల అధికారులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పిలుస్తుంది.

**గోకవరం. జనసముద్రం న్యూస్ జూన్ 13**



కృష్ణుని పాలెం అంగన్వాడి కేంద్రం నందు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఎంతో ఘనంగా ప్రారంభించబడింది.ఎంతో ఘనంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ ఇందిరా రాణి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అంగన్వాడీ టీచర్ లు తెలిపారు. వేసవి సెలవులు పూర్తవడంతో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న తరుణంలో చిన్నపిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్చడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని వారు తెలిపారు. తల్లుల సమక్షంలో చిన్నపిల్లలందరికీ విద్యాభ్యాసం అంగన్వాడి సిబ్బంది జరిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అల్లాడ అరుణ, అంగన్వాడి టీచర్లు ఎ .త్రిలక్ష్మి, పి అప్పాయమ్మ, ఎన్ దీనారత్నం, సిహెచ్ విజయలక్ష్మి, ఎస్ కొండా రత్నం, హెల్పర్స్ ఐ అరవాలమ్మ, సిహెచ్ పద్మ, బి శివగంగ, జె శిరీష, పిల్లలు , తల్లులు పాల్గొన్నారు.

# శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో 5వ వార్షికోత్సవ వేడుకలు



**అమడగూరు,జనసముద్రం న్యూస్,జూన్ 13:**

మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమం నేటితో 5 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంనందువృద్ధులు,పలువురుప్రముఖులు,దాతలు సమక్షంలోఘనంగా5వవార్షికోత్సవంనిర్వహించుకున్నారు .అనంతరం వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం గత 5 సంవత్సరాల నుంచి అందరి సహకారంతో దిగ్విజయంగా కొనసాగుతుందని, వృద్ధాశ్రమం స్థాపించి 5 వసంతాలు పూర్తి చేసుకుని వృద్ధులకు ఎప్పటికప్పుడు ఏలోటు లేకుండా తన సొంత కుటుంబం లాగా భావించి సేవలు అందించిన ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతికి శుభాభివందనాలు అని తెలియజేశారు.అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి మాట్లాడుతూ వృద్ధాశ్రమానికి ఎప్పటికప్పుడు ప్రోత్సాహం,సహాయం అందించి ముందుకు నడిపించిన ప్రతిఒక్కదాతలకు,ప్రముఖులకు,మండలపాత్రికేయులకు, కుటుంబ సభ్యులకు శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం తరపున కృతజ్ఞతలని తెలియజేశారు.

# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో మహారాష్ట్ర నాచురల్ గ్యాస్ లిమిటెడ్ బృందం పర్యటన

**జనసముద్రం న్యూస్ జైపూర్ జూన్ 13:**

సింగరేణి బొగ్గు గనులను, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను బుధవారం రోజున మహారాష్ట్ర నాచురల్ గ్యాస్ లిమిటెడ్ అధికారుల బృందం సందర్శించడం జరిగింది, సందర్శనలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో లిక్విడ్ న్యాచురల్ గ్యాస్ లేదా నాచురల్ గ్యాస్ ను వినియోగించడానికి కావలసిన సదుపాయాలు, ఇతర సౌకర్యాలను అధ్యయనం చేయడం జరిగిందని అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో లిక్విడ్





న్యాచురల్ గ్యాస్ ఉపయోగించడానికి కావలసిన సదుపాయాల గురించి. అలాగే న్యాచురల్ గ్యాస్ ను ఇంధనంగా వాడడం వలన కర్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించవచ్చునన్నారు,

ఈ కార్యక్రమంలో జిఎం (ఓ సి పీస్) డివిఎస్ఎన్ రాజు, జిఎం (జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్) కే శ్రీనివాసులు, జె ఎన్ సింగ్ చీఫ్ ఆఫ్ (ఓ &ఎం) కే శివప్రసాద్ (ఏజీఎం) ఫైనాన్స్, మురళీధర్ (ఏజిఎం)( ఈ &ఎం) మదన్మోహన్ పాల్గొన్నారు

# కొండపల్లి చంద్రం నాయుడు ఇచ్చిన తేనేటి విందులో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి

**సంబేపల్లి, జనసముద్రం న్యూస్ జూన్ 13:**

సంబేపల్లి మండలం ఊటుపాలెం గ్రామానికి చెందిన నాయకులు కొండపల్లి చంద్రం నాయుడు ఏర్పాటు చేసిన తేనేటి విందులో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి తనయుడు, టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి గారు పాల్గొన్నారు. గ్రామస్తులతో సాన్నిహితంగా మెలిగిన ఆయన, వారి సమస్యలు ఆరా తీశారు .



# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు అందజేసిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.13)**

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ఘట్కేసర్ మున్సిపల్ పట్టణంలోని బాల,బాలికల పాఠశాలలో ఉచితంగా పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ మరియు యూనిఫామ్ లు అందజేసిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లిపావనిజంగయ్య యాదవ్,ప్రధానోపాధ్యాయులు పాపి రెడ్డి,విజయ.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముందుగా విద్యార్థులకి పెద్దపీట వేసింది అని వేసవి ప్రారంభం అయినా మొదటి రోజే విద్యార్థులకు యూనిఫామ్ అదేవిధంగా పాఠ్య పుస్తకలు మరియు వంట గదికి కావాల్సిన వంట సామాగ్రి సైతం ప్రవేశపెట్టింది అని,ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ



ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు మరియు నోట్‌బుక్‌లు,అర్హత కలిగిన ఉపాధ్యాయులు,ఉత్తమ మౌలిక సదుపాయాలు మరియు ప్రభుత్వ సంస్థల్లో చదివిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు,రవాణా ఛార్జీలు,ఐఐఐటి బాసరలో ప్రవేశం మరియు ఉన్నత విద్య స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాల గురించి విస్తృత ప్రచారం చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.ప్రధానోపాధ్యాయులు తరగతి గదులు మరియు పాఠశాల పరిసరాల శుభ్రతను మరియు పాఠశాలకునీటిసరఫరాను కూడా నిర్ధారించుకోవాలి. జూన్‌నాటికి పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్‌లు,వర్క్‌బుక్‌లు మరియు కుట్టిన యూనిఫామ్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని వారికి సూచించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నాశ్రీన్ సుల్తానా,కడుపొల్ల మల్లేష్,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు, యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,మొయినార్టీ సెల్ అధ్యక్షులు ఫరూక్,నాయకులు సిరాజ్,నర్సింగ్ రావు,ఖయ్యాం, రఫిక్,సల్మాన్ రాజ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం చానా బాధాకరం



**జనసముద్రం న్యూస్. జూన్ 13:**

అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరగడం తో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డిగుజరాత్ లోని అహ్మదాబాద్ దగ్గర చాలా దారుణమైన ఎయిర్ క్రాష్ భారతదేశంలోనే ఇది చాలా పెద్ద ఎయిర్ క్రాష్ దాంతో విమానం కూలి 242 మృతి చెందడం జరిగింది, మృతుల్లో 169 మంది భారతీయులు 53 బ్రిటిషర్లు ఏడుగురు పోర్చుగీస్ ఒకరు కెనడియన్ 11 మంది చిన్నారులు ఇద్దరు పసిపిల్లలు కూడా చనిపోవడం చాలా బాధాకర విషయం వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతితెలియచేస్తున్నాను

# మానుకోటలో బోగస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పర్మిషన్ ను రద్దు చేయాలి

**- లేనియెడల వందల మందితోని డీఈఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం**
**- డీఈవో రవీందర్ రెడ్డి ను కోరిన,బోడ రమేష్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు, తేజావత్ వాసు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ జూన్ 13**

మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి గారిని కలిసి మానుకోట జిల్లా కేంద్రంలో బోగస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను రద్దు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానుకోటలో కొత్తగా ప్రారంభిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అనేది పూర్తిగా అది బోగస్ స్కూల్ .ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అనే ఫ్రాంచైజీ మహబూబాబాద్ జిల్లాకు రాలేదు. మహబూబాబాద్ లో ఉన్నటువంటి ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఒకసారి నిజమైన



ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లోగో తో పాటు మానుకోట ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఉన్న లోగోను క్షుణ్ణంగా పరిశీలిస్తే మీకు అర్థమవుతుందన్నారు. అదేవిధంగా ఈ బోగస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అనేది గిరిజనుల భూములు కబ్జా చేసుకుని ఎటువంటి నిర్మాణ అనుమతులు లేకుండా మరియు స్కూల్ పరిమిషన్ లేకుండానే కేవలం ఓపెనింగ్ పర్మిషన్ తోనే విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు చేసుకుంటున్నారు. ఇకనైనా ప్రజలు గ్రహించి ఏ ఒక్క విద్యార్థిని విద్యార్థులకు బోగస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో పంపించవద్దని కోరారు. ఒకవేళ పంపించినట్లయితే విద్యార్థి యొక్క ఒక విద్యా సంవత్సరం మధ్యలోనే ఆగిపోతుంది. అందువల్ల ఆ విద్యార్థి భవిష్యత్తులో ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది అని అన్నారు. కేవలం ఈ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరును అడ్డం పెట్టుకొని గిరిజన లంబాడి ప్రజల భూములను కాజేయడం అనేది డాక్టర్ జన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి కుట్రలో ఒక భాగం అని అన్నారు. ఇలాంటి మాయ మాటలు చెప్పే డాక్టర్ ప్రమోద్ రెడ్డిని బోగస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యజమానులు గ్రహించి వెంటనే తమ ఆలోచనను విరమించుకోవాలని అన్నారు. లేనియెడల వందల మందితోని డీఈఓ కార్యాలయాన్ని ముట్టడికి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ధరావత్ హాతిరాం నాయక్, భూ బాధితులు భూక్య శ్రీను నాయక్, భూక్య రవీందర్ నాయక్, భూక్య లాల్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# లక్కిరెడ్డిపల్లి హార్టికల్చర్ ఆఫీసర్ గా సి.సింధూరి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 13**

లక్కిరెడ్డిపల్లి మండలానికి నూతన హార్టికల్చర్ ఆఫీసర్ గా నూతన బాధ్యతలు చేపట్టారు సాధారణ బదిలీలల్లో భాగంగా కడప నుంచి బదిలీపై లక్కిరెడ్డిపల్లి కి వచ్చారు

# ఏడాది చంద్రబాబు పరిపాలన లో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు



**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 13**

కూటమి ప్రభుత్వానికిసరిగ్గాఈరోజుకిఏడాది పూర్తయిందని మేనిఫెస్టోలో ఇచ్చినవి కాకుండా ఇవ్వనివి కూడా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని గాలివీటి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు. గురువారంలిరామాపురం గెస్ట్ హౌస్ లో ఘనంగా ఏడాది పాలన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా గాలివీటి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ..అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళు సంక్షేమం కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మద్దిరేవుల రమేష్ రెడ్డి భవనం వెంకటరామిరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి అంజనారెడ్డి ఎస్ టి ఎస్ సి విజిలెన్స్ మానటింగ్ కమిటీ సభ్యులులివెంకట రమణ టిడిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హత్య చేసిన కేసులో అల్లుడిని అరెస్ట్ చేసిన ఘటకేసర్ పోలీసులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జూన్.13)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ ఘట్టు మైసమ్మ ఏరియా నందు తేదీ 11-6-2025 రోజున జరిగిన హత్య కేసు యందు ఘటకేసర్ పోలీసులు అదే రోజు సాయంత్రం 19:30 గం. ల సమయంలో యన్నంపేట్ ఎక్స్ రోడ్స్ వద్ద టేకు చెట్లలో దాగి ఉన్న నిందితుడు అయిన శాతోలు దొరబాబు తండ్రి సుబ్రమణ్యం, వయస్సు:30సం.లు,కులం:వడ్డెర,వృత్తి:కల్లుగీత,గ్రామం:మైసమ్మగుట్ట
కాలనీ,ఘట్‌కేసర్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఇంటి నెం:1-54/1/22,రాజయ్‌నగర్‌కాలనీ,గోపంపల్లి, శేర్లింగంపల్లి,రంగారెడ్డి జిల్లా.,ఆధార్: 6625 7760 5303 ని పట్టుకొని విచరించగా,ఈ నేల



06.06.2025 తేది నిందితుడు అత్త అయిన బుజ్జి ఫోన్ ని దొంగతనం చేసి అమ్ముకొని మద్యం తాగడంతో నిందితుడు అత్త అయిన బుజ్జి ఫోన్ తీసుకురావాలని పదే పదే నిందితుడి పై ఒత్తిడి తీసుకువచ్చింది.దీంతో నిందితుడు బుజ్జి ని చంపితే ఫోన్ గురించి అడగదు అనుకోని అందుకు సమయం కోసం చూస్తుండగా,తేది 10.06.2025 నాడు మృతురాలు చిన్న కూతురు మరియు రెండొవ కూతురు మరికొంతమంది కారుణపురంలోని చర్చికి వెళ్ళి ఆ రోజు రాత్రి అక్కడే బస చేయడంతో మృతురాలు ఒక్కటే తన గుడిసెలో నిద్రపోయింది. దాంతో ఆమె ఒక్కటే ఉండడం చూసి ఇదే అదునుగా భావించి 11.06.2025 ఉదయం 04:00 సమయంలో నిందితుడు మృతురాలు గుడిసెలోకి వెళ్ళి ఘాడనిద్రలో ఉన్న మృతురాలుని నిందితుడు గొంతు పీసీకి చంపినాడు అని ఒప్పుకున్నాడు.దీనిపై కేసు నమోదు చేసిన ఘటకేసర్ పోలీసులు నిందితుడుని అరెస్ట్ చేసి జుడీష్యల్ రిమాండ్ కి పంపడమైనది.తదుపరి దర్యాప్తు కొనసాగుతుంది.

# విద్యార్థుల అభ్యాసంలో ఉత్తమ మార్పు తీసుకురావడమే లక్ష్యం

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ చేసిన నిశ్చల్ నాగిరెడ్డి

**చిన్నమండెం, జనసముద్రం న్యూస్ జూన్ 13**



చిన్నమండెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రి అందిస్తూ స్కూల్ కిట్లు పంపిణీ చేశారు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి తనయుడు, టిడిపి యువ నాయకుడు నిచ్చల్ నాగిరెడ్డి .

ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్స్, పెన్సిల్ బాక్సులు, వాటర్ బాటిల్స్ వంటి ఉపకరణాలు అందజేశారు. విద్యార్థుల అభ్యాసంలో ఉత్తమ మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని, గ్రామీణ విద్యకు తోడ్పాటుగా ఇటువంటి సేవా కార్యక్రమాలు ముమ్మరం చేస్తామని నిచ్చల్ నాగిరెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొని నిశ్చల్ నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# కిషన్ రెడ్డి బండి సంజయ్ రాజీనామా చేసి బయ్యారం ఉక్కు పరిశ్రమకై ఉద్యమించాలి

- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి
- బయ్యారం ఉక్కు పరిశ్రమ పోరాట కేసులో నేడు కోర్టుకు హాజరైన నేతలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూన్ 13:

మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ అన్ని పార్టీల ఆధ్వర్యంలో చేసిన ఉద్యమంలో భాగంగా నేడు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి కాంగ్రెస్ నాయకుడు శంతన్ రామరాజు మిర్యాల మల్లికార్జున్ గుంజే హనుమంతు కోర్టుకు హాజరయ్యారు




ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ
పదేళ్లు అధికారంలో ఉండి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో బిజెపి మొసలి కన్నీరు కారుస్తుందన్నారు
రాష్ట్రం నుంచి మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి బండి సంజయ్లు వెంటనే రాజీనామా చేసి బయ్యారంలో ఉక్కు పరిశ్రమల సమై ఉద్యమించాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు ఉన్న బిజెపి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఏం చేస్తుందని ప్రశ్నించారు నాడు కెసిఆర్ మోడీ కుమ్మక్కై బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో తోడుదొంగలయ్యారని ఇప్పటికైనాబయ్యారంలోఉక్కుపరిశ్రమప్రారంభించాలని లేకపోతే మరి ఒక ఉద్యమం ప్రారంభం చేస్తామని బి అజయ్ సారధి రెడ్డి

# 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం -సంకల్పంతో సాకారం"

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

ఆమనగల్లు మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి. అధ్యక్షతన బిజెపి పార్టీ 11 సంవత్సరాల కార్య శాల సమావేశానికి అధ్యక్షత వాయించడం జరిగింది.

కల్వకుర్తి నియోజకవర్గంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్వర్యంలో నిర్వహించిన 'వికసిత్ భారత్ కా అమృత్ కార్యశాల' కార్యక్రమంలో పాల్గొన్న నాగర్ కర్నూలు జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్. మాట్లాడుతూ.
11 సంవత్సరాలలో ప్రధాని నరేంద్ర మోదీ. అందించిన అద్భుతమైన సుపరిపాలనలో పరిపూర్ణాత్మకమైన అభివృద్ధి సాధించిన అనేక అంశాలను మోడీ గారి పరిపాలనలో నేషనల్ హైవే, రైల్వే, ఎయిర్పోర్ట్స్, నిరుద్యోగ పరిష్కారం, రక్షణ రంగం, ఉత్పత్తులు అనేక రంగాలలో



ఏర్పాటుచేసినప్రదర్శనశాలలో పాల్గొన్నడం జరిగింది. భారతదేశం 2047 కళ్ళ వికసిద్భారత్ గా పురోగమించడంలో ప్రజలు నిండు మనసుతో నరెంద్ర మోడీ ని ఆశీర్వదించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమనగల్ మాజీ జెడ్పిటిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండె హరిప్రసాద్, అమంగల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ. జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్, బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ప్రవీణ్ రెడ్డి, జగన్ రెడ్డి, నరేంద్ర రాథోడ్, పాషా బాయ్, పారేస్ యాదవ్, యాదయ్య యాదవ్,రేవల్లి కృష్ణ, కేశవులు, వడ్డె రాజు, పాపయ్య. పెద్దయ్య రాజశేఖర్ సందీప్, చెక్కల సాయి, సాయిబాబా,తదితరులు పొల్గోన్నారు

# అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జూన్ 13:

మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడానికి అన్ని ప్రాథమికపాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్టిపిటి ఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బలాష్టి రమేష్ పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.
ఎన్నికల ముందు ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభిస్తామని హామీ
ఇచ్చిన ప్రభుత్వం 13 జిల్లాలలో 210 పూర్వ ప్రాథమిక పాఠశాలలు మంజూరు చేయడం సరి



అయింది కాదన్నారు. మహబూబాబాద్ జిల్లా వంటి అత్యధిక గిరిజనులు ఉన్నటువంటి వెనుకబడిన ప్రాంతంలో కూడా ఒక్క పాఠశాలలో కూడా పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించకపోవడాన్ని టిపిటిఎఫ్ మహబూబాద్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.
విద్యా కమిషన్ 33 జిల్లాల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని సూచించినప్పటికీ ఇష్టానుసారంగా ప్రారంభించడం సరి అయింది కాదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లుల సకాలంలో చెల్లించాలని, అలాగే మధ్యాహ్న బోజన స్లాబ్ రేట్లు పెంచాలని కోరారు. పాఠశాలల్లో బిల్లులు రాక అసంపూర్తిగా మిగిలిపోయిన మూత్రశాలలను వెంటనే పూర్తి చేయించాలని రమేష్ విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# అర్బన్ కాలనిలో విపరీతంగా పెరిగిన పిచ్చి చెట్లను తొలగించాలి

## -షేక్ రియాజ్ డివైఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా
(జూన్.13)జనసముద్రం న్యూస్ :

భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో మొన్న కురిసిన అకాల వర్షాల వల్ల విపరీతంగ పెరిగిన పిచ్చిచెట్లను తొలిగించి సానిటేషన్ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు షేక్ రియాజ్ మాట్లాడుతూ అర్బన్ కాలనిలో వర్షాల కారణంగ విపరితంగ పిచ్చి చెట్లు పెరిగాయని దీనివలన పాములు,తేల్లు జనవాసాల మధ్య వస్తున్నాయని దీనివలన కాలనీ ప్రజలు తీవ్ర



బయందోలనకు గురైతున్నారు.
అలాగే క్రిమి కీటకాలు,దోమలు పెరిగి అక్కడ నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులకు గురైతున్నారని వెంటనే చెట్లను తొలిగించి షానిటేషన్ పనులు చేయాలని భువనగిరి మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.వెంటనే స్పందిచిన కమిషనర్ చెట్లను తొలిగించి,సానిటేషన్ పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాధారపు తరుణ్,ఎండి సాజిద్,సాయి, సాగర్,టి.హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయి

## ఇందిర ఇండ్లుభూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్, ఎంపీడీవో రవీందర్

కామేపల్లి జనసముద్రం జూన్ 13:

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా పథకాలు దశలవారిగా అమలు అవుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు
కామేపల్లి మండలం రుక్కి తండ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు బానోత్ మైనా, లకావత్ సరోజ జాటోత్ సరోజ ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం గురువారం నాడు పండుగ వాతావరణం లో జరిగింది. భూమి పూజ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ తో పాటు మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని పూజా కార్యక్రమం అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన లోటు బడ్జెట్ తో ఉన్నప్పటికీ వారు ఇచ్చిన పథకాలనుకూడ కొనసాగించడంతోపాటు , కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేయటం చాలా గొప్ప విషయమని, పథకాల అమలు కొద్దిగా లేటు అవుతుందేమో కానీ, తప్పకుండా పూర్తిస్థాయిలో మంజూరు అవుతాయని, 2023 డిసెంబర్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో



ఎలాగైతేకాంగ్రెస్పార్టీకిపూర్తి మద్దతు ప్రకటించామో, అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఎంత త్వరగా నిర్మాణాలను పూర్తి చేస్తూ ఉంటే దశలవారీగా బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ప్రభాకర్రెడ్డి,హౌసింగ్ఏఈనగేష్, సూపరింటెండెంట్ నరేందర్,పంచాయతీ కార్యదర్శి ఎం డి ఫజల్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మాజీ సర్పంచ్ లాకావత్ బీమా, లాకవత్తు రాములు గుగులోతు రవి కురసం రాధమ్మ చల్ల రాజు, బాదావత్ నాగరాజు ఫుల్ చందర్, లబ్ధిదారులు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించిన ఉచిత యూనిఫామ్లు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 13

కూకట్పల్లి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్లు మరియు పాఠ్య పుస్తకాలను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి చేతులమీదుగా పిల్లలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అయిన మొదటిరోజునే తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్లు, టెక్స్ట్ బుక్స్ మరియు నోట్ బుక్స్ అందించడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న ఈ ఉచిత పుస్తకాలు, యూనిఫామ్లు పంపిణీ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యను మరింత సమర్థవంతంగా అందరికీ అందుబాటులోకి తీసుకువస్తుందని కొనియాడారు.
కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, అంజయ్య యాదవ్, జి.గోపాల్, సత్యనారాయణ, సుధాకర్, లక్ష్మీ, పాఠశాల సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నరసింహులు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు,ఏఏ పి సి చైర్మన్ లక్ష్మీ, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలో సపోర్ట్ చేయాలని వ్యక్తి పై కర్రతో దాడి

## కేసు నమోదు చేసిన జమ్మికుంట (టౌన్) సి.ఐ.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 13 జూన్

నిన్న తేదీ 11- 6- 2025 రోజున అర్ధరాత్రి 12 గంటలకు జమ్మికుంట పట్టణానికి చెందిన కసుబోజుల వెంకటేశ్వర్లు (వెంకన్న) ఇంటికి, జమ్మికుంట పట్టణానికి చెందిన దేశిని కోటేశ్వర్ (కోటి )అనే వ్యక్తి వెళ్లి రాబోయే ఎన్నికల్లో తనకు సపోర్ట్ చేయాలని బెదిరిస్తూ కర్రతో తలపై కొట్టగా రక్త గాయం అయినదని, మరో గుర్తు తెలియని వ్యక్తి చేతులు పట్టుకున్నాడని, అడ్డు వచ్చిన తన భార్యను కూడా కోటి కర్రతో కొట్టాడని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. ఎస్. రామకృష్ణ తెలిపారు.

# పాఠశాల విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా పాఠ్యపుస్తకాల పంపిణీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 13

కూకట్పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకార్పొరేటర్జూపల్లిసత్యనారాయణరావు విద్యార్థులకు యూనిఫామ్ మరియు పుస్తకాలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తల్లితండ్రుల ఆశలు నిలబడుతూ.. ఉన్నత చదువులు చదువుకుని దేశానికి, తల్లితండ్రులకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంఈఓ కిషన్, ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

- ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి
- సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనసముద్రంన్యూస్ జూన్13

మహబూబాబాద్ జిల్లా లో భూ పోరాట కేసులో భాగంగా కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు
భూపోరాటాల కేసులో భాగంగా నేడు మహబూబాబాద్ జిల్లా కోర్టుకు వామపక్ష పార్టీల నేతలు పెరుగు కుమార్ దేశపల్లి నవీన్ సామ పాపయ్య పోచారం కృష్ణ హాజరైనారు ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ నాడు భూ పోరాటాల కేసులో భాగంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టింది అన్నారు నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని పదేళ్ల కాలంలో ప్రజలను మోసం చేసింది టిఆర్ఎస్ పార్టీ అన్నారు అర్హులైన వారికి ఎవరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదన్నారు నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టించి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని పేరు కుమార్ తెలిపారు కోర్టుల చుట్టూ అక్రమ కేసుల్లో తిరుగుతున్నామని పెట్టిన అక్రమ కేసులు అన్ని వామపక్ష నేతలపై ఎత్తివేయాలని నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు

# బుక్కరాయ సముద్రం యువజన సంఘం అధ్యక్షుడిగా అమ్మవారిపేట బండి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నిక

జనసముద్రం న్యూస్,జూన్ 13,అనంతపురం జిల్లా:

గురువారం జరిగినటువంటిసమా వేశంలో యువజన కమిటీలు చేయడంలో భాగంగా బుక్కరాయసముద్రం మండలం అమ్మవారిపేట గ్రామానికిచెందిన బండి శంకర్ గారిని మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బండి శంకర్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది



# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.13)జనసముద్రం న్యూస్ :

బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన టంటం నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.నిరుపేదైనా మృతురాలు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ తన వంతు సహాయంగా రూ.5,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా మాజీ వార్డ్ సభ్యులు సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ రూ.2,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రక్తని కృష్ణ,అంబటి చంద్రయ్య,సిద్దగోని శ్రీకాంత్ గౌడ్,తిరుపెల్లిఎల్లేష్,టంటంయాదగిరి,మేకలమల్లేష్, బుయ్య బస్వయ్య,సిల్వరి రమెష్,టంటం శ్రీను,టంటం యాదగిరి,తిరుపెల్లి శ్రీను,టంటం శివ,అంబటి రాజు,అంబటి మహేష్,గోలనకొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న మోసగాళ్లు





**జనసముద్రం న్యూస్. జూన్ 13:**
ఉద్యోగాలు ఇప్పిస్తానని వారి వద్ద నుండి 17 లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసిన ఘటనలో నిందితుని అరెస్టు చేసినట్లు దేవరకొండ ఏఎస్పీ మౌనిక తెలిపారు.పోలీసులు తెలిపిన వివరముల ప్రకారం అనంతపురం జిల్లా ధర్మవరం గ్రామానికి చెందిన మాదిన్నె కృష్ణ ఏ వేణుగోపాల రెడ్డి తండ్రి వెంకయ్య గతంలో ఎన్నో మోసాలకు పాల్పడి అదే అలవాటుగా పట్టణానికి చెందిన మూడవత్ స్వాతి, షేక్ సైదా బేగం వద్ద 17 లక్షల రూపాయలు తీసుకుని నీటిపారుదల శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. 17 లక్షల రూపాయలు ఇచ్చిన బాధితులకు ఉద్యోగం రాకపోగా, డబ్బులు తీసుకున్న వ్యక్తి పారిపోయేసరికి దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న దేవరకొండ సీఐ నరసింహులు మరియు వారి టీం ఎంతో చాకచక్యంతో నిందితుడిని పట్టుకొని అతని వద్ద ఉన్న ఎనిమిది లక్షల రూపాయలు ఒక ఫోను స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి కేసును చేదించిన పోలీసులకు ఏఎస్పీ అభినందించారు.

# బాలవికాస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**జనసముద్రం న్యూస్ జూన్ 13 సైదాపూర్**
సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామంలో గురువారం రోజున బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహ హాస్పిటల్ డాక్టర్ సంధ్యారాణి వారు హన్మకొండ నుంచి వచ్చి మహిళలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి దాదాపు 100 మంది మహిళలకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలబోతారం గ్రామ కార్యదర్శి ఎం హరీష్ ,కారోబార్ ఎం రాజేష్ ,మరియు హుజురాబాద్ కోఆర్డినేటర్స్ ఎండి ఖాజాబీ, రజిత, హైమావతి, మరియు హాస్పిటల్ బృందం డాక్టర్ సంధ్యారాణి ,తేజ, ఆశివ భార్గవి, మరియు సిస్టర్స్ ఫరాహ, రాజేశ్వరి, పి ఆర్ ఓ రవీందర్ రెడ్డి తమ సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు బాలవికాస సేవా సంస్థ చేస్తున్న ఈ అమూల్యమైన సేవలను గుర్తిస్తూ ఆరోగ్యం పట్ల



గర్భాశయ రోగాల పట్ల శ్రద్ధ వహించాలని సూచించడం వల్ల మహిళలు అవగాహన తెలుసుకోవడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న బాలవికాస ను గ్రామ ప్రజలు అభినందించారు

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రారంభించిన ఎస్ ఓ పల్లె అనితాదేవి.

## విద్యార్థులు విద్యా క్రమశిక్షణ అలవర్చుకోవాలి.



**జనసముద్రం న్యూస్ జూన్ 13 ఎల్కతుర్తి మండలం**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం రోజున కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ వో పల్లె అనితా దేవి మాట్లాడుతూ.పిల్లలకు పోషక ఆహారాన్ని అందించడం నాణ్యమైన విద్యా బోధన అందించి వాళ్ల కలలు నెరవేరేటట్టుగా విద్యావంతులుగా చేయడమే మా లక్ష్యం వాళ్ల వాళ్ల గోల్స్ ప్రకారం తీర్చిదిద్ది వాళ్ళను మాకంటే పై స్థాయిలో చూడాలని పిల్లలకు పాఠ్యపుస్తకాల యూనిఫామ్స్ నోట్ బుక్స్ పిల్లలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ వో పల్లె అనితాదేవి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇన్చార్జులు శ్రీలక్ష్మి ఇందిరా ఉపాధ్యాయులు జయసుధ ఆసియా అనురాధ విజయ, కల్పన, స్వరూప, రాజమణి,ఆయాలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# వెంకట్రావుపల్లి ప్రీమియర్ లీగ్ ప్రారంభం



**జనసముద్రం న్యూస్ ,జూన్ 13**
**చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా**
చిన్నశంకరంపేట మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఉల్లి నక్క నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ వెంకట్, మాజీ ఎంపిటిసి కర్రోల్ల నాగరాజు, చేతుల మీదుగా క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభించారు. మొత్తం నాలుగు జట్లు ఈ లీగ్ లో పాల్గొంటాయి. వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహ దారుద్యానికి స్నేహభావం పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు.
ఆర్గనైజర్స్‌సిద్దు,సత్యం,నాగరాజు,వెంకటస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు,యూనిఫాం,పాఠ్య పుస్తకాలు మరియు నోట్ పుస్తకాలు పంపిణి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూన్13)**
పెద్దేముల్ మండల కేంద్రంలో ఇందూరు పాఠశాలలో విద్యార్థులందరికీ టెక్ట్స్,నోట్ బుక్స్,ఒక జత యూనిఫాం ను తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి అందించడం జరిగిందని మండల విద్యాదికారి నర్సింగ్ రావు తేలిపారు. తల్లిదండ్రులందరికీ విజ్ఞప్తి ప్రభుత్వ పాఠశాల లో పిల్లలను చేర్పించి ప్రభుత్వ బడులపై నమ్మకం కల్పించగలరని వారు కొరారు.మీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులందరు కృషి చేస్తారని అనిఎంఈఓనర్సింగ్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లితండ్రులు పాల్గొన్నారు

# గడప గడపకు కేంద్ర ప్రభుత్వ పథకాలను చేర్చాలి

**- ఆ దిశగా ప్రతి ఒక్కరం కృషిచేద్దాం.**
**- జగిత్యాల జిల్లా మండల బుగ్గారం మండల బిజెపి మేడవేణి శ్రీధర్ నాయకులు**



**( జనసముద్రం న్యూస్. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )**
గడప గడపకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు గడప గడప కు బీజెపిణి చేర్చేందుకు మనందరం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని బుగ్గారం మండల బీజెపి పార్టీ అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ పిలుపు నిచ్చారు. గురువారం బుగ్గారం మండల కేంద్రంలో బీజేపీ కార్యవర్గ సమావేశం జరుగగా కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, స్వచ్ఛ భారత్ కన్వీనర్ రాజేష్ లు హాజరయ్యారు. కార్యక్రమం లో శ్రీధర్ మాట్లాడుతూ 11ఏండ్ల నరేంద్ర మోడీ పాలనలో వికసిత్ భారత్ లాగా దేశం పరుగులు పెడుతోందాన్నారు. ప్రపంచ దేశాల్లో ఆర్థిక అభివృద్ధి లో గతంలో 11 వ స్థానం లో ఉన్న భారత్ ను నేడు నరేంద్ర మోడీ నాలుగవ స్థానం లో నిలిపాదన్నారు. ఎన్నో దేశ పటిష్ట నిర్ణయాలతో మిగతా ప్రపంచ దేశాలే నివ్వేరబోయే పరిస్థితులు నెలకొన్నయ న్నారు. భారత శత్రు దేశమైన పాకిస్తాన్ కు ఇటీవలే సిందూర్ తో చుక్కలు చూపించిన ఘనత నరేంద్ర మోడీదని కొనియాడారు. కార్యక్రమం లో బుగ్గారం మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాస్ దొన కొండ అనిల్, బిజెపి మండల ఉపాధ్యక్షులు కేతి రవీందర్ రెడ్డి బండారి సత్తన్న, కార్యదర్శి నరేష్ సునీల్ , కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు కందునూరు లచ్చయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు చీపిరిశెట్టి మధుకర్, భూత్ అధ్యక్షులు వడకాపురం సతీష్ చెట్ల సునీల్, పంచిత మల్లేష్ గడ్డం మహేష్ గోలి లింగారెడ్డి సంపత్ రావు తదుపరులు పాల్గొన్నారు.

# చొప్పదండి తాసిల్దార్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో భూ భారతి రెవెన్యూ సదస్సు



**- రాగంపేట రెవెన్యూ సమస్యలు చూసి ఆశ్చర్యపోయిన రెవెన్యూ అధికారులు**
**- ఒక్క రోజులోనే రికార్డ్ స్థాయి దరఖాస్తులు**
**- భూ సమస్యలపై ప్రశ్నించిన ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి మండలంలోని రాగంపేట రెవెన్యూ పరిధిలో భూభారతి రెవెన్యూ సదస్సు రాగంపేట గ్రామంలోని హనుమాన్ దేవాలయం పరిధిలోని ఫంక్షన్ హాల్లో చొప్పదండి తాసిల్దార్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు నిర్వహించారు.
ఈ రెవెన్యూ సదస్సుకు అధిక సంఖ్యలో రైతులు హాజరై తమ దరఖాస్తులను సమర్పించారు. రాగంపేట రెవెన్యూ గ్రామంలో ఉన్న రైతుల సంఖ్య 1050 అయితే అందులో 459 మంది రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించాలంటూ భూభారతిలో దరఖాస్తులు ఇచ్చారు. జిల్లాలోని అత్యధికంగా దరఖాస్తులు రావడం చూసి రెవెన్యూ అధికారులు ఆశ్చర్య చకితులయ్యారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా ఈ రెవెన్యూ గ్రామాలను పరిపాలించిన రెవెన్యూ అధికారులు కలెక్షన్ల మీద చూపిన శ్రద్ధ కరెక్షన్ల మీద చూపకపోవడం రెవెన్యూ సమస్యలకు కారణమని ఆవేదన వ్యక్తం చేశారు.
చొప్పదండి తాసిల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అనుమతించిన మేరకు చిత్తశుద్ధితో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రైతులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి, త్రిపాల్ సింగ్, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షులు స్థానిక మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచులు మామిడి లతా రాజేశం, గుంట రవి, తొట్ల గంగ మల్లయ్య, రెవెల్లి సర్పంచ్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం

**- ప్రారంభించిన ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ ఎంఈఓ చదువుల సత్యనారాయణ.**

**- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.**





**జనసముద్రంన్యూస్,జూన్13,ఎల్కతుర్తి మండలం .**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బిసి కాలనీ ప్రాథమిక పాఠశాలను గురువారం రోజున స్థానిక ఎంపీడీవో. ఎంఈవో చదువుల సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయుల బృందం స్థానిక కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో పునః ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ్ కుమార్ ఎంఈవో చదువుల సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఘనంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ రెండు స్కూల్ యూనిఫార్మ్స్ అందజేశారు

ఎంఈవో సత్యనారాయణ మాట్లాడుతూ. బీసీ ప్రాథమికపాఠశాలలో అందిస్తున్న మౌలిక వసతుల గురించి విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందించడం జరుగుతుందని ప్రతి ఒక్క విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థిని యొక్క భవిష్యత్తును ఆలోచించి నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులకు పిల్లలను ఎక్కువ సంఖ్యలో స్కూలుకు పంపిచాలని బీసీ స్కూల్లో చదివిన పిల్లలు గురుకులాలకు 14 మందికి సీటు వచ్చినందుకు ప్రభుత్వ పాఠశాలకు గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల ఎంపిడివో విజయ్ కుమార్ ఎల్కతుర్తి మండల ఎంఈవో చదువుల సత్యనారాయణ ఉపాధ్యాయురాలు వంటల విజయ. ఏ సరేష్మ, ఎం రమాదేవి,ప్రేమలత, ఉషారాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, గౌడిశాల రాజయ్య గౌడ్, శనిగరపు సరూప, శనిగరపు వెంకటేష్, అంబాల స్వామి, వీరాచారి, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పండగలా స్కూల్ రీ ఓపెనింగ్







**జనసముద్రం న్యూస్ జూన్ 13:**

గంగారంబీ మండలం లోని కామారం జిపి.బర్ల మల్లయ్య గుంపు పాఠశాలలో ఈ రోజు పాఠశాలల పుణబీ ప్రారంభం సందర్భంగా పాఠశాలను సుందరంగా అలంకరించి ఆవరణలో ముగ్గులు వేసి బెల్లోన్స్.మామిడి ఆకుల తోరణాలు కట్టి ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు స్వీట్స్ పంచి వేడుకల జరుపుకున్నారు.న్యూ జాయిన్ పిల్లలకు పలకలు బలపాలు బ్యాగ్స్ పాఠ్య పుస్తకాలు యూనిఫామ్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి పంచాయతీ సెక్రటరీ రాములు ఐకేపి సిసి విజయ వివో సరిత ఉపాధ్యాయులు నాగేశ్వర్ రావు ఈరులాల్ పాల్గొన్నారు

# వార్త విలేకర్ నాగరాజ్ న్యాయం చేయాలి :

## మా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు వినతి పత్రం





**( జనసముద్రం న్యూస్. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )జూన్ 13**

విలేకరి ఆత్మ హత్యకు కారకులైన వారిని శిక్షంచి బాధితునికి నాగరాజ్ న్యాయం చేయాలనీ కోరుట్ల అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించి అనంతరం కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబుకు వినతి పత్రం సమర్పించిన మా ప్రెస్ క్లబ్ కోరుట్ల. కార్యక్రమంలో మా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం. ప్రధాన కార్యదర్శి పెడిమల్ల రాజు. ఉపాధ్యక్షులు ముక్రం బేగ్. కార్యదర్శి జాకీర్ హుస్సేన్. ఎండి రఫీ. గట్ల శ్రీనివాస్. మొహమ్మద్ జమీల్. షేక్ సాదిక్ అలీ. మొహమ్మద్ సుజాయిత్. శ్రీనివాస్.సాంబారి మహేష్. తుమ్మల శేఖర్. మొదలగు వారు పాల్గొన్నారు

# వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**తన సొంత వాహనాన్ని బడిబాట విద్యా వాహిని ప్రచార రథంగా మార్చిన ఎమ్మెల్యే**

**గంగాధర మండలం మల్లాపూర్ లో విద్యాశాఖ అధికారులకు వాహనాన్ని అప్పగించిన ఎమ్మెల్యే**



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు.

తన సొంత వాహనాన్ని బడిబాట విద్యా వాహిని వాహనంగా మార్చాలని నిర్ణయించారు. తన ఆలోచనను ఆచరణలోకి తీసుకువచ్చి తన సొంత వాహనాన్ని విద్యా వాహిని వాహనంగా మార్చి బడిబాట ప్రచార కార్యక్రమంలో ఉపయోగించేలా చేశారు. గురువారంగంగాధర మండలం మల్లాపూర్ లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో వాహనాన్ని విద్యాశాఖ అధికారులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎవ్వరు చేయని విధంగా ఆలోచన చేసే, అందజేసి తన గొప్పదనాన్ని చాటుకున్నఎమ్మెల్యేమేడిపల్లి సత్యంను నియోజకవర్గ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ప్రశంసలు వెల్లువెత్తాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోప్రభుత్వంకృషి చేస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసి, ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను మళ్లించే విధంగా కుట్రలు జరిగాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

చొప్పదండి నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నట్టు, పాఠశాలల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద మధ్యతరగతి విద్యార్థికినాణ్యమైనవిద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ రావు, స్కూల్ హెచ్ఎం అంజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు దుబ్బాసి బుచ్చన్న, పడితపల్లి కిషన్, కోల ప్రభాకర్, కొలిపాక స్వామి, సీనియర్ నాయకులు సత్తు కనకయ్య, గంగాధర సుదర్శన్ గునుకొండ బాబు వేముల అంజి, కంకణాల రాజగోపాల్ రెడ్డి, గుజ్జుల బాపురెడ్డి, కర్ర బాపురెడ్డి, గరిగంటి కరుణాకర్, మంత్రి మహేందర్, పెంచాల చందు, పానుగంటి సత్యం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తోటపల్లి బ్యారేజ్ నిర్వాస్థితులు సమస్యలు పరిష్కరించాలి:ఏపీ రైతు సంఘం డిమాండ్

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ ఏ హరి. జూన్: 13:**

. కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న నిర్వా స్థితులు తోటపల్లిబ్యారేజ్నిర్వాస్థితిలసమస్యలుపరిష్కరించాల నిఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు గురువారంపార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం కృష్ణమూర్తి. ఉపాధ్యక్షులు బంటు దాసు మాట్లాడుతూ తోటపల్లి న

పెండింగ్ సమస్యలు గత ప్రభుత్వం పరిష్కారం చేయలేదని ప్రభుత్వ పరిష్కారానికి చర్యలు చేపట్టలేదని ఆందోళన ప్రభుత్వ ఉదాహరణకు 1500 మంది ఇంటి నిర్మాణ బిల్లులు చెల్లించలేదని నిర్వా సీత కొన్ని గ్రామాలకు మౌలిక సదుపాయాలు




కల్పించలేదనిపెండింగ్సమస్యలుతక్షణమేపరిష్కరించాలని లేకుంటే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలోపోరాటాలఉదృతంచేస్తామన్నారు







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram